THE ANDHRA PATRIKA MADRAS

పంచమ ముద్రణము
వెల రు 4 0-0
పోస్టేజి రు 0-9-0
ఆంధ్రగ్రంథమాల,
మద్రాసు 1.

ఆంధ్రపత్రిక

FOUNDER DESODHARAKA K NAGESWARA RAO

తెలుగు పెద్దలు
గ్రంథకర్త:
కీ॥ శే॥ శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రి
వెల రు 3/- తపాలా ఖర్చులు 0-7-0
ఆంధ్రగ్రంథమాల, మద్రాసు 1

Regd No. M 1118 సంపుటం 37 సంచిక నెం 260 వికృతి సం॥ మార్గశిర శు॥ త్రయోదశి శుక్రవారం 22 12 1950 విడిపత్రిక వెల 1 అణా

నేపాలులో రాజ్యాంగ సంస్కరణలు: నెహ్రూకు రాణాప్రభుత్వ హామీ

నెలాఖరులోగా ప్రకటిస్తామని భారతప్రధానికి లేఖ

పార్లమెంటులో వివరణ

న్యూఢిల్లీ డిసెంబరు 21: 'చాలా విస్తృతమైన మార్పులతో కూడిన నూతన రాజ్యాంగ సంస్కరణములను నేపాలులో ప్రస్తుతపు నేపాలు ప్రభుత్వము చేయదలచింది ఆ సంస్కరణలన్నీ నేపాలు ప్రజలకు డిసెంబరు మాసాంతములోగా ప్రకటించెదము మా నేపాలు రాజ్యమునకు సరిహద్దులో నున్న పెద్ద పొరుగురాజ్యమువారిచే మిత్రభావముతో నొసంగబడిన సలహాను దృష్టిలో నుంచుకొని, ఈ నూతన రాజ్యాంగసంస్కరణములను అమలుపరచడమగును అని పై రీతిగా నేపాలుప్రభుత్వ ప్రధాని భారతప్రధాని నెహ్రూగారికి ప్రమాణపూర్తిగా వాగ్దానము చేయుచు ఒక లేఖ వ్రాసారి

ఈ లేఖ నెహ్రూగారికి మొన్న 19 తేదీని చేరినది ఈ విషయమును నేడు ఇండియా పార్లమెంటులో ప్రధాని నెహ్రూ వెల్లడించారు

నేపాలు వ్యవహారములూర్చి నేడు ఎండిన్ నెహ్రూ పార్లమెంటులో చేసిన ప్రకటనయందు యీ క్రింది విషయములను వివరించెను

త్రిభువన వీర విక్రమ మహారాజాగారి విషయములో భారతి ప్రభుత్వము ఇ వరలో వెలడించిన అభిప్రాయము నే అనుసరించి యున్నది నేపాలు శాంతి భద్రతలు ఏర్పడి నేపాలు ప్రభుత్వము స్థిరముగా నుండుటకు త్రిభువన విరవిక్రమ మహారాజాగారి రాజ్యాధిపత్యం వహించుటలేదు ఆయన నే క్రమమైన రాజుగా ఇంతికరకు పరిగణించి యున్నాము ఇకముందుగూడా అలా పరిగణించక పోయిన యెడల అనేక చిక్కులు సంభవించ గలవు శాంతియుతముగా న్యాయపోరాం పరిష్కార మగుటకు అనేక మేర్పడుటకు నేపాలు ప్రభుత్వము తరఫున ఢిల్లీకి పంపబడిన నేపాలు ప్రతినిధి వర్గమునకు భారతి ప్రభుత్వపు సలహాలు లిఖితముగా అందజేయు బడెను (ఈ కాగితమును ఢిల్లీలో నెహ్రూగారు చదివిరి) ఈ సలహాలకు నేపాలు ప్రభుత్వము సిద్ధమనండి యీ నెల 19 తేదీని ప్రత్యుత్తరము వారు చేరి ది (దీనినికూడా నెహ్రూగారు ఢిల్లీలో చదివిరి)

భారతి ప్రభుత్వి మొసంగిన సలహాలు ముఖ్యంగా మూడు కలవు

(1) నేపాలు రాజ్యముయొక్క భవిష్యత్ప్రభుత్వి విధానమును తియారుచేయు నిమిత్తమై నేపాలు ప్రజలచే ప్రత్యక్షముగా ఎన్నకోబడి ప్రతి ధి ర్గముగల రాజ్యాంగ పరిషత్తు నొకదానిని ఏర్పాటు సేయవలెను

(2) ఈ పరిషత్తు నూతన రాజ్యాంగమును నిర్ణయించవలెను

(3) పదుమంతర ప్రభుత్వము నొక దానిని

(3 వ పేజీ చూడుడు

కామన్వెల్తు ప్రధానుల సభానంతరమే కరాచీకి రాగలనని నెహ్రూ

పాకిస్థాన్ ప్రధానికి వర్తమానం యుద్ధనిషేధ ప్రతిపాదనపై ఉత్తరప్రత్యుత్తరాల ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 21 లండన్‌లోజరిగే కామన్వెల్తు ప్రధాన మంత్రుల సమావేశంలో పాల్గొని, ఇండియాకు తిరిగివచ్చిన తరువాత నే కరాచి దర్శించగలనని భారత ప్రధానమంత్రి పండిత జవహర్‌లాల్ నెహ్రూ పాకిస్థాన్ ప్రధాని లియాకత్ అలీఖాన్‌కు తెలియపరచాడు

యుద్ధ బహిష్కరణ ప్రతిపాదనవిషయంలో ఈ ఉభయులమధ్య ఇటీవల నడచిన ఉత్తరప్రత్యుత్తరాలను పండిత నెహ్రూ నేటి ఉదయం పార్లమెంటుకు సమర్పించారు

ఈ ఉత్తర ప్రత్యుత్తరాలను చిన్న పుస్తకంలా ప్రచురించవలసియున్నది

తన ఆఖరిలేఖలో లియాకత్ అలీకి పండిట్ నెహ్రూ ఇలా తెలియపరచాడు —

"యుద్ధాన్ని బహిష్కరిస్తూ పంయుక్తంగా ప్రకటనచేయుటంవల్ల ఈ ఉభయదేశాలమధ్య ఇంకా నిలిచిఉన్న వివాదాలన్నిటిపై స్నేహపూరితమయిన వాతావరణంలో చర్చలు జరపవచ్చునని నేను దృఢంగా విశ్వసిస్తున్నాను ప్రపంచంలో అంతటా యుద్ధ మేఘాలు కమ్మరిస్తున్న ఈ సమయంలో ఇండియా పాకిస్థానులు అట్టి ప్రకటన చేయడంలో శాంతి నిధిపత్ర ఉన్నది"

డిసెంబరు 11 వ తేదిని పండిత నెహ్రూ పంపిన ఈ లేఖలో ఇంకా ఇలా ఉన్నది "తరచుగా మనం కలుసుకొనగలం మన దృక్పథాలను పరస్పరం అవగతంచేసుకుని, ఆయా వివాదాలను పరిష్కరించుటకు వీలగునని, ఈ ఉభయదేశాలమధ్య స్నేహసంబంధాలు అభివృద్ధిపరచడానికి దోహదమిస్తుంది అంగువల్లనే ఈ సమావేశాలను నేను అత్యంతి ప్రాధాన్యమిస్తున్నాను"

ఈ లేఖలో పండిత నెహ్రూ ఎన్నో ప్రధాన మన్యలు గురించి చర్చించాడు వాటిలో ముఖ్యమైనవి ప్రచారము, తూర్పు బెంగాల్ శరణార్థులక్షేమము కాశ్మీరు ఎంజాబ్ కాలువలు కాందిశీకులఆస్తి పాకిస్థాన్ అల్లరులు కాశ్మీరు విషయంలో ఆయన ఇలా ఉద్ఘాటించాడు "కాశ్మీరు సంస్థానానికి భద్రతకల్పించి కాశ్మీరుప్రజలు స్వతంత్రంగా తిమ భవిత్వం నిర్ణయించుకొనడానికి అవకాశం కల్పించే ఎట్టి ఏర్పాటునైనా ఇండియా అంగీకరిస్తుంది"

ఆయన ఇంకా ఇలా తెలియపరచాడు — "మీరు (లియాకత్ అలీ) నవంబరు 27 వ తేదిని వ్రాసిన లేఖ చేరినది. కాని పార్లమెంటుకు సమర్పించే నిమిత్తం ప్రచురిస్తున్న లేఖలలో దానిని చేర్చడానికి వ్యవధి లేకపోయింది

"యుద్ధబహిష్కరణ ప్రతిపాదన మీరు ఇంకా అంగీకరించకపోవడం శోచనీయం ఆయినప్పటికీ, ఇండియాపై దాడిచేసే కోరిక

2 వ పేజీ చూడుడు

తెగూరప్రాచ్య సమస్యల 'శాంతియుత పరిష్కారం'

చైనా యావచ్ఛక్తితో కృషి చేస్తుందని పెకింగ్ ప్రతినిధి జనరల్ వూ ప్రకటన

లండన్ డిసెంబరు 20: దూరప్రాచ్య సమస్యలు శాంతి యుతంగా పరిష్కారమయ్యే మార్గం అన్వేషించ డానికి చైనా తన యావచ్ఛక్తితో కృషి చేస్తు దని కమ్యూనిస్టు చైనా ప్రతి ధి వర్గ నాయకుడు జనరల్ వూ న్యూయార్కు నుండి విమానంలో నే డిక్కడికి చేరుకొనగా నే ప్రకటించాడు

ఆయన పెకింగు ప్రతినిధి వర్గంలోని ఇతర సభ్యులు లండ్ ప్రాగ్ నగరాల మీదుగా పెకింగుకు తిరిగి వెడుతున్నాడు

జనరల్ వూ ఇంకా ఇలా చెప్పాడు—

"చైనా ప్రజలు శాంతి కాంక్షిస్తున్నారు అంతేకాక దురాక్రమణ నుండి దేశాన్ని రక్షించుకోవాలనీ, దురాక్రమణ జరిగే అవకాశాలు లేకుండా చేయాలనీ కోరుతున్నారు.

"అన్ని సమస్యలు ముఖ్యంగా దూరప్రాచ్య సమస్యలు శాంతియుతంగా పరిష్కారం కావాలనే చైనా ప్రభుత్వం ఇంతవరకు కాంక్షిస్తున్నది.

"మా ప్రధానమైన ప్రతిపాదనలను భద్రతా మండలి నిరాకరించి నప్పటికీ దూరప్రాచ్య సమస్యలకు శాంతి యుతమైన పరిష్కార మార్గాన్ని అన్వేషించడానికి మేము కృషి చేయగలము.

"అమెరికా సాయుధ దురాక్రమణకు ఒడిగట్టిన కారణంచేత ఉత్తర కొరియా ప్రజా సైన్యాలతో కలసి, చైనా స్వచ్ఛంద సైనికులు కూడా తప్పని పరిస్థితిలో యుద్ధ చర్యలు జరుపవలసి వచ్చింది. యుద్ధాన్ని సత్వరమే అంతం చేయుమని చైనా స్వచ్ఛంద సైనికుల మద్దతు కోరడానికి చైనా సంసిద్ధంగా ఉన్నది

"అమెరికా సైన్యాధికారుల లక్ష్యం శాంతిస్థాపన కాదు వారికి ఇతర లక్ష్యాలున్నవి యుద్ధ విరమణకే వారు నా సహకారంగా కృషి చేసివుట్లయితే యుద్ధం నిలుపుచేయడం సాధ్యం కాగలదు.

"కొరియా ప్రజానీకమైనను చైనా స్వచ్ఛంద సైనికులు కదలకుండా చేసి అమెరికా బలాలు దురాక్రమణ సాగించి యుద్ధం విస్తృతం చేయడానికి ఇప్పటి యుద్ధ విరమణ ప్రతిపాదన ఉద్దేశించబడినవి

ఇట్టి కుట్రలను పట్టడిచేసి, ప్రపంచంలోని శాంతికామక ప్రజలకు తెలియపరచడం మా లక్ష్యం

"అమెరికా విధానం పరిణామంగా ప్రపంచ యుద్ధం సంభవించేపరిస్థితి నెలకొన్నది

విమానాశ్రయం దగ్గర ఒక గంట ఉన్న తరువాత వారి విమానం తిరిగి ప్రాగ్‌కు బయలుదేరింది

లండన్‌లోని రష్యా రుమేనియా, చెకోస్లోవేకియా పోలండు దేశాల రాయబారులు విశ్వశాంతి సమితి అధికారులు, బ్రిటిషు విదేశాంగ శాఖాధికారులు ప్రతినిధులు వారికి స్వాగతం.

విమాన వాశ్రయంచుట్టు పోలీసులు వారికి కాపలా ఉన్నారు

వారు న్యూయార్కులో కొన్ని రేడియో పెట్టు వంటపాత్రలు కొన్నారు విగ్యా

చ్ఛక్తి పరికరాలు బలలు మొదలగు ఒక టన్ను బరువైన సరకులు తమతో తీసుకొని వెడుతున్నారు.

కస్టమ్స్ సలహాదారుల అధికారులు వారి సామానుల పరీక్షించకుండా వారికి రాజకీయ ప్రతినిధులకిచ్చే సౌకర్యాలు కల్పించారు.

ప్రకటన ముగించిన తరువాత జనరల్ వూ బ్రిటిష్ ప్రజలకు క్రిస్మస్ పండుగ సందర్భంలో తన అభినందనల సందేశాలు.

ప్రాగ్‌కు ఆగమనం

ప్రాగ్ డిసెంబరు 20: చైనా ప్రతినిధి వర్గంవారు లండన్‌నుండి విమానంలో నేటి రాత్రి ఇక్కడికు చేరుకున్నారు

కొత్తపంటతో గ్రామాల్లో ఆహార రేషనింగు రద్దు

మద్రాసు ప్రభుత్వ నిర్ణయం

మద్రాసు, డిసెంబరు 21 తోటు జిల్లాలలోను, స్వయం పోషకముగ వున్న జిల్లాలలోను ఫలసాయము లభించగానే ఆయా జిల్లాలలో గ్రామ రేషనింగ్ ఎత్తివేయవలెనను నిర్ణయమును అమలు జరుపవలెనని నేడు మంత్రివర్గ సమావేశము నిర్ణయించినట్లు తెలియుచున్నది

మంత్రివర్గము ఇవ్వాళ సెక్రటేరియట్‌లో ముఖ్యమంత్రి శ్రీ కుమారస్వామి రాజా అధ్యక్షతను సమావేశమై రాష్ట్ర ఆహారస్థితి గురించి ఇటీవల బొంబాయిలో జరిగిన ఆహారమంత్రుల సమావేశ నిర్ణయములను గురించి పరిశీలించిరి

"ఏ జిల్లాలో ఎప్పుడు గ్రామ రేషనింగ్ ఎత్తివేయవలెనో రెవిన్యూబోర్డు (సివిల్ సప్లయిలు)వారితో సంప్రదించి ప్రభుత్వమువారు నిర్ణయించెదరు జోన్ల నేకరణను కూడ విరమించుటకు నిశ్చయించినట్లు తెలియుచున్నది—

మునిసిపలు పట్టణములన్నింటలో రేషనింగ్ అమలుజరుగుచుండి మిగిలి జిల్లాలలో కూడ పెద్ద పట్టణములు పారిశ్రామిక ప్రాధాన్యముగల పట్టణములలో రేషనింగ్ అమలు జరిపెదరు.

మిగిలి జిల్లాలలో ప్రస్తుతమున్న నేకరణ విధానములో మార్పులుండ నియమునిసిపల్ పట్టణములలో రేషనింగ్ అమలుజరిపి ఎదిరని ఆహారమంత్రి శ్రీ రోమ్ విజోరియా నేడు ఎమ్ పికాన తరము విలేఖలకు తెలిపెరి

ఆహారవిషయములో స్వయం సమృద్ధి జిల్లాలు దక్షిణ కర్నాటకు జిల్లాలలో మునిసిపలు పట్టణములలో రేషనింగ్

2 వ పేజీ చూడుడు

1952-53 లో కృష్ణ వంతెన నిర్మాణం?

న్యూఢిల్లీ డిసెంబర్ 20 "కాపలసిన సమయం లభిస్తే, 1952 53 సంలో విజయవాడ దగ్గర కృష్ణానదిమీద రోడ్డు వంతెన నిర్మాణం ప్రారంభం కావచ్చును. 76 లక్షల రూపాయలతో, రెండు సంలో పూర్తి అవుతుందని అంచనా వేయబడ్డది అని నేడు పార్లమెంటులో మోటూరి సత్యనారాయణ గారి ప్రశ్నకు సమాధానాలు ఎమ్ మంత్రి పంతులు గారు జవాబిస్తూ వెల్లడించారు

శివాపురం గ్రామంలో అడవికాపరి హత్య

కమ్యూనిస్టుల దురాగతం

కర్నూలు డిసెంబరు 20 నంద్యాలకోట్కూరు తాలూకా శివాపురంలో గతరాత్రి సుమారు 10 మంది కమ్యూనిస్టులు ఎస్ ఎ వదూద్ అనే అడవికాపరిని హత్యచేసినట్లు తెలియవచ్చింది జిల్లాకలెక్టరు చిలపతి మొదలియార్ గారు, పోలీసు ఉద్యోగులు అచ్చటకు వెళ్లారు

ఈ సంఘటనగురించి అధికారవర్గాల ద్వారా ఈ దిగువ సంగతులు తెలిసినవి అధికారులంతా అచ్చటకు వెళ్లినందున ఇవి అధికారరీత్యా ధృవపడలేదు

చనిపోయిన వదూద్ వనక ఒకసారి ఒక కాంట్రాక్టరుకు కమ్యూనిస్టులతో సంబంధమున్నదని అధికారులకు తెలిపాడు అంగువల్ల కమ్యూనిస్టులు అతనిపై పగబట్టారు

గతరాత్రి సుమారు 100 మంది కమ్యూనిస్టులు యూనిఫారములు ధరించి శివాపురంవచ్చి వదూద్ ఎక్కడ వున్నాడని విచారించారు అతడు అచ్చటనున్న కొత్తపల్లి వెళ్లినట్లు తెలుసుకుని అక్కడికి వెళ్లారు అక్కడి ఒక ఇంట్లో అతడు నిద్రపోతుండగా, బల్లెముతో పొడిచి చంపివేశారు అతని తువాకీ తూటాలూ తీసుకుపోయారు

తరువాతి కొత్తపల్లి అడవికోవరితాలూకా తుపాకీ తూటాలూకూడా లాగుకొన్నారు సుబ్బలకుంట, ఇంద్రేశ్వరం, గుమ్మడిపురగ్రామాల అడవికాపరులతాలూకా తుపాకులు తూటాలుకూడా తీసుకుపోయారు ఇంద్రేశ్వరంలో నుకాంగేస్తున్న ఫారెస్టు రేంజరు సుబ్బిపింగ్ యూనిఫారం ఊడతీయించి తీసుకొన్నారు అచ్చటకు అక్కడవున్న అడవుల కంట్రాక్టరు ఎస్టేట్ పాపాబుచేతివున్న గడియారంకూడా లాక్కొన్నారు కంజరగన్ రెండుకేర్లు విద్యుంకూడా అడిగి తీసుకొని వెళ్లిపోయారు

ఇన్‌ష్యూరు ఉత్తరాలకుకూడ ఇకపైన విమానవాహనయోగం

న్యూఢిల్లీ డిసెంబరు 20: పార్లమెంటు గ్రాంట్ల డిమాండ్లపైన చర్చసందర్భంలో మాటాడుతూ రవాణా ఉపమంత్రియైన ఖుర్షీద్ లాల్ గారు "ఇన్‌ష్యూరు ఉత్తరాలను విమానాల్లో తీసుకొనిపోవడం విషయమై ప్రభుత్వంవారు తీవ్రంగా ఆలోచిస్తున్నారని యివాళ పార్లమెంటులో వెలడించారు

త్వరలోనే సదరు ఉత్తరాలకు విమాన యానయోగం పడుతుందని ఆశిస్తున్నట్లుగా కూడా ఆయన చెప్పారు

కొత్తరకం 'గ్యాస్' బాంబు

కొరియా రంగంలో కమ్యూనిస్టుల ప్రయోగం

టోకియో, డిసెంబరు 21: తూర్పు కొరియాలోని హుంగ్నామ్ ప్రాంతాన్ని రక్షిస్తున్న అమెరికా మూడవడివిజనుకు చెందిన ఒకరెజిమెంటుపై కమ్యూనిస్టు సైన్యాలు గమ్మాయుధ కృత్రిమ పేలుబాంబు ప్రయోగించినట్లు యుద్ధరంగంనుండి వచ్చిన వార్తలవల్ల తెలుస్తున్నది.

ఆవిషవాయువుకు సంబంధించిన విషయాలు దానిఫలితాలను అతిరహస్యంగా ఉంచుచున్నారు

జపాన్ సైన్యాలు 1937 లో చుంగ్కింగులో చైనీయులపద్ద విషవాయువు కృత్రిమ బాంబర్ షెల్సు వక్షిపరచుకున్నటు తెలుస్తున్నది

షెల్సులో ఉన్న విషవాయువుపుల్లు ఊడిపోవుటవలన దానిని చాల తొక్కువగా ప్రయోగిస్తే కాని ప్రాణాపాయం ఉండదని కూడా తెలుస్తున్నది.

అమెరికా జెట్ ఫైటర్ బాంబులు నేటి ఉదయం 3 పర్యాయాలు కమ్యూనిస్టు సైన్యాలకు చెందిన ఎమ్ ఐ 15 విమానాలతో పోరాడినవని అమెరికా పంచము విమాన బలం ప్రకటించింది

వాతావరణపరిస్థితి అనుకూలంగా లేనికారణంచేత సమితి వాయువిమానాలు గతరాత్రి దాడులు జరుపలేదు

నేడు పదాతిసయిన్యాల పోరాటమేమీ జరుగలేదు

నిన్నటిరోజున తూర్పు కొరియాలో 80 మైళ్ళ పొడవైన యుద్ధరంగంలో పోరాటము చెలరేగింది.

హుంగ్నామ్ కేంద్రప్రాంతంలో చిక్కుపడిన సమితిసయిన్యాలకు సమితి యుద్ధనౌకలు, యుద్ధవిమానాలు తోడ్పడినవి

క్రిస్టమస్ సమయ లో కమ్యూనిస్టు సయిన్యాలు ప్రభ్రాంతమైన దాడి చేయవచ్చునని తెలుస్తున్నది- సమితి బలాలు వాయవ్య కొరియాలో రక్షణ సన్నాహాలు తురకుగా చేస్తున్నవి

38 వ అక్షాంశ రేఖకు ఉత్తరంగా వున్న అన్ని ప్రధాన నగరాలను విమోచన చేసినట్లు ఉత్తర కొరియా ప్రభుత్వం నిన్నటి రోజున ప్రకటించింది

ప్రధానమైన చైనా సయిన్యాలు ఇకా 38 వ అక్షాంశరేఖకు ఉత్తరంగా 70 మైళ్లలో సమీకరింపబడి వున్నవి

సూలుఎగుమతిపూర్తినిషేధానికిప్రభుత్వాలోచన

న్యూఢిల్లీ డిసెంబరు 21 దేశంలో దేశీయ పరిశ్రమకు కూలంకారతి లేకుండాచేసే విధిత్రం నూలు ఎగుమతులను పూర్తిగా నిషేధించే విషయమై ప్రభుత్వం యోచిస్తున్నదని ఎరిక్రమలమంత్రి హరికృష్ణ మెహతాబ్ నేడు పార్లమెంటులో ప్రకటించారు 32 80 100 నంబర్లనూలు ఎగుమతి ఇదివరకే నిషేధితమైనదనీ ఇతర నంబర్లనూలుపై నిర్బంధాలు వున్నాయనీ మంత్రిగారు కృష్ణస్వామి భారతి నేసిన స్వల్పవ్యవధిప్రశ్నకు ప్రత్యుత్తరంగా తెలిపారు 66 నెలచేలుల అమెరికా పత్తి తిక్కు పంపరలకు తేవలం నూలుమిలులకు కేటాయించారనీ అనూలను చేతిఎరిక్రమకే పంచుతారనీకూడా మంత్రిగారన్నారు (యు ఐ)

విశాఖ నౌకాకేంద్రాన్ని ప్రభుత్వం తీసుకోవాలి: అంచనాసంఘ సలహా

న్యూఢిల్లీ డిసెంబరు 21 భారతప్రభుత్వ ఆర్థిక స్థాయి సంఘము నిన్న కాయంకాలము ఆర్థిక సభ్యుడు శ్రీ చింతామణి దేశముఖ్ అధ్యక్షతను సమావేశమై ఒక స్విస్ దేశకంపెనీ సహకారముతో, యంత్రి పరికరములను తయారు కర్మాగారమును స్థాపించవలెనని సూచించెను విశాఖ పట్టణ నౌకాకేంద్రము లో మూడు నౌకలు తయారు చేయుటకు అవసరమైనను అంగీకరించెను పార్లమెంటు సభ్యుల అంచనా సంఘం విశాఖలోని నౌకాకేంద్రమును ప్రభుత్వము తీసికొని అభివృద్ధి కార్యక్రమములో అత్యవసర విషయముగా పరిగణించవలెనని సిఫారసు చేసినదనీ కంపెనీవారు కనక ప్రభుత్వమున భాగస్వాములుగా చేర్చుకొనుటకు అంగీకరించకపోయిన అందుకు తగుమైన కారణమును చేయ లేదని సూచించెను కళాసరకుసుబటి ఈ సంస్థలో వ్యయమును అంగీకరించెను పార్లమెంటు సభ్యుల అంచనా సంఘం

భారతప్రభుత్వపు పొదుపు కార్యక్రమం

ఇక మూడున్నర మాసాలలో కోటి రూపాయలు వెనకవేయాలని ఆర్థికమంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 21 ప్రభుత్వం పొదుపుచర్యలద్వారా ఈ సంవత్సరం ఇంకామిగిలి కాలంలో ఒక కోటిరూపాయలు వెనకవేయగలగాలని ఆర్థికమంత్రి చింతామణి దేశముఖ్ నేడు పార్లమెంటులో ప్రకటించారు

వచ్చే ఆర్థికపు బడ్జెటులో 65 లేక 67 కోట్ల రూపాయల వెనకవేయటానికి వీలుగా ఆర్థిక మంత్రిత్వశాఖ ప్రతిపాదనలు తయారుచేసినది ప్రభుత్వఖర్చులో పొదుపు చేయవలసినట్లు మూడికి 10 అంకెలు ఖర్చు తగ్గించడం ఇ గుకు ఉపయోగించింది ఈ తగ్గింపు రక్షణ, పునరావాస శాఖకు వర్తించదు, అని మంత్రిగారన్నారు (పి టి ఐ)



ఐ. ఆర్. పి
రేడియోలు
ఆంధ్రదేశము నందు
అన్ని పట్టణములు
తాలూకాలయందు
డీలర్లు కావలెను

వివరములకు:
ఆంధ్రజిల్లాలకు సోల్ డిస్ట్రిబ్యూటర్సు,
వి ఆర్ బి అండ్ కో,
గుడివాడ (కృష్ణాజిల్లా)

గంటల పంచాంగం

విళంబి సం॥ మార్గశిర శు॥ త్రయో॥ 1950 సం॥ డిసెంబరు 22 శుక్రవారం
శు॥ త్రయోదశి ప 11-6 తో 24 0 వర్జ్యం రా 11 41 ల 1-29 కు

శు॥ చతుర్దశి డిసెంబరు 23 శనివారం
శ॥ చతుర్దశి ప 1 33 తో ప 8-39 వర్జ్యం ప 2 4 ల 4 41 కు

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన నరవర,
యప్రియము తనమనంబున కగు దా
నొరులకునవి నేయకునిని పరాయణము
పరమధర్మపథముల కెల్లన్
(మహాభారతము)

విళంబి సం॥ మార్గశిర శు॥ త్రయో॥
శుక్రవారం

చక్కని సూచనలు

శ్రీ రాజగోపాలాచారిగారు చెప్పినట్లు, స్నాతకోపన్యాసములందు వక్తలు సాధారణముగా స్నాతకులకు ఉన్న తాశయములనుగురించి ఉద్బోధనలు చేయుట పరిపాటి అయిపోయినది. మొన్న, లక్నో విశ్వవిద్యాలయ స్నాతకసభలో వారిచ్చిన ఉపన్యాసమున ఈవిధమైనఉద్బోధనలు లేకపోలేదు అది తప్పనివరి విద్యార్థులు తమ విద్యను ముగించుకొని కళాశాలలను వదలిపోవుచున్నపుడు, కడసారిగా పెద్దలైనవారు ఒకరు ఉత్తమ సలహాలను ఇచ్చుట అన్నివిధములా ఉచితము

అయితే శ్రీ ఆచార్యులవారు, సామాన్య ఉద్బోధనలతో వదలక, నాయకులైనవారు, నాయకులుకాగల వారు, అందరు శ్రద్ధ వహించవలసిన అంశమునుగురించి, ప్రస్తావించిరి విద్యావిధానమును సంస్కరించునందర్భములో ఆలోచించవలసిన కొన్ని ముఖ్య విషయములనుగురించి వారు ప్రసంగించిరి ఆయన చెప్పినట్లు, ఎవరేమి చెప్పినను, విశ్వవిద్యాలయముల నుండి వెలువడువారే దేశనాయకత్వమును వహించవలసియుండును కొందరు తమ అసాధారణ ప్రజ్ఞచే ప్రసిద్ధులైనప్పటికి, సామాన్యముగా విశ్వవిద్యాలయములలో విద్యావంతులైనవారే నాయకులుగ రాగలరు రేపు నూతన రాజ్యాంగమున పార్లమెంటుకు ఎన్నిక అవుటకు ప్రత్యేక విద్యార్హతలు అనునవి అనవసరమైనప్పటికీ, విద్యావంతులే నాయకత్వభారమును వహించక తప్పదు అందువల్ల శ్రీ రాజగోపాలాచార్యులుగారు, స్నాతకసభలో, విద్యార్థులు అలవరచుకొనిన గుణములతోపాటు, విద్యాసంస్కరణనుగురించికూడ ప్రసంగించుట ఉచితముగ నున్నది

విద్యావిధానమును సంస్కరించుటలో అనేక సమస్యలను పరిష్కరింపవలసియున్నది వాటన్నిటిలోను ముఖ్యమైనది విద్యను ఏభాషద్వారా బోధించవలెనను సమస్య అతిముఖ్యమైనది, కష్టమైనది ఈ సమస్య ఇంత ప్రాముఖ్య మగుటకు దేశమంతటికి జాతీయభాష అనునది లేకపోవుటే కారణము. అందువల్లనే మాతృభాష, (అనగా ప్రాంతీయ భాష) హిందీయా, లేక ఇంగ్లీషా వాటిలో దేనిని ఉపయోగించవలెనను సమస్య ఉత్పన్న మగుచున్నది మాతృభాషకే స్థాన మివ్వవలెనను భావమునకు మొదటబలము రాగలదు రాజభాషగా గుర్తింపబడిన హిందీయున్నది దీనికన్న ఒక శతాబ్దము పైగా అన్ని ప్రాంతములందు ఉన్నత విద్యను బోధించుటకు ప్రయోగింపబడుచున్న ఇంగ్లీషుభాష కలదు వాటితోపాటు పుస్తకములు, పరీక్షలు, విశ్వవిద్యాలయములు, అధ్యాపకులు పరస్పర భావము తెలిసికొను సమస్య కలదు ఇవన్నియు భావకు సంబంధించినవే శ్రీ రాజగోపాలాచారిగారు ఈ భాషా సమస్యను గురించి విస్పష్టముగ తెలుపకపోయినప్పటికీ, వారి భావ మేమో ద్యోతకమగుచున్నది "మన విధానములోని లోపములను మనము విస్మరింపనక్కర లేదు అయితే ఇంతవరకు నిర్మించి, ఒక రూప మిచ్చినదానిని—దానికి కారణము లేవైనా కావచ్చును—కాలహరణ మను నది లేకుండ దాని స్థానమున సమానపటిష్ఠముగల భాషను ప్రతిష్ఠింపగలమను నమ్మక ముండినగాని ఉన్నదానిని నాశనము చేయుట శ్రేయస్కరముకాదు" అని శ్రీ రాజగోపాలాచారిగారు చెప్పుటవల్ల త్వరపడి ఇంగ్లీషుభాషను తొలగించకూడదని వారి తాత్పర్యమైనట్లు చెప్పకనే వ్యక్తమగుచున్నది వాస్తవిక పరిస్థితులను సక్రమముగ గమనించగలవారు, నిష్పాక్షిక దృష్టిగలవారు శ్రీ రాజగోపాలాచారిగారి అభిప్రాయముతో ఏకీభవింపక తప్పదు వారి సహచరులు కూడ కొందరు ఈ దృష్టిని అలవరచుకొనుట అవసరము ఇంగ్లీషుభాషను ఇంగ్లీషువారి పరిపాలనతో ముడిపెట్టుటవల్ల ఇంగ్లీషుయెడల హేయభావమునకు కారణమగుచున్నది హిందీ భాషావాదులు ఈ భావమును మార్చుకొనుట ఉత్తమము, శ్రేయస్కరము కూడ ఏది సౌలభ్యమనునది చూడవలెను గాని, హేతురహితమైన భావోద్రేకమునకు అవకాశ మివ్వకూడదు హిందీభాషవ్యాప్తి ఈ మధ్య టెలిగ్రాములు పంపుట జరిగినది అది సంపూర్ణముగా వ్యర్థప్రయాస అని తేలినది ఈ మధ్య మద్రాసులో జరిగిన విశ్వవిద్యాలయ ఉపాధ్యాయుల సమావేశములో ఉన్నత విద్యబోధనలో ఇంగ్లీషు బోధనభాషగా నుండవలెనని తీర్మానించిరి రాజభాషగ ఇంగ్లీషును ఉంచుకొనుటలో న్యాయత ఏమియును లేదు

రాజగోపాలాచారిగారు మరొక చక్కని విషయమునుకూడ బోధ చేసిరి దేశములు పరస్పరము ఆధారపడుట అన్యరాజ్యములు తింగి అధిపత్యము వహించుటగా ఎంచరాదనిరి ఇటు ఇంగ్లండుతోగాని, అమెరికాతోగాని ఏవిధమైన సహకారము తలపెట్టిననూ దేశము వారికి లొంగిపోయినదని కేకలు పెట్టుట కొందరికి పరిపాటి అయిపోయినది ఈ భావము కేవలము విస్పష్టమైన మానసిక భావములు లేకపోవుటవల్లనే కలుగుచున్నది శ్రీ రాజగోపాలాచారిగారు చెప్పినట్లు "ప్రపంచము స్వాతంత్ర్య పథము వెంట పడుచున్నప్పటికి, అదే సమయమున దేశములు సన్నిహితమగుట కూడ జరుగుచున్నది ప్రపంచ ఐక్యమును కోరుచూ, పరస్పరము ఆధారపడకూడదనుట, కేవలము పొరబాటు"

అస్థికలు రాష్ట్రాలకు పంపరాదని పటేల్ వాంఛ

29 న నిమజ్జనోత్సవం

న్యూఢిల్లీ, డిసెంబరు 20 సర్దార్ పటేల్ అస్థినిమజ్జనము డిసెంబర్ 29 తే మధ్యాహ్న సమయమున ప్రయాగలోనుండలి త్రివేణి సంగమములో జరుగును శ్రీ దయాభాయ్ పటేలుగారు తన అస్థికలను తీసికొని పోయి మండి అహమ్మదాబాదుకు, అక్కడి నుండి ఢిల్లీకి, ఢిల్లీనుండి ప్రయాగకు తీసికొని వెళ్ళవలసి డిసెంబరు 29 తే ఉదయము ఆయన ప్రయాగ చేరును. భారతదేశమందంతట ఏకకాలమున అస్థినిమజ్జనము జరుపుటకు అస్థికలను పంపవలెనని పలువురు ప్రార్థించియున్నారు సర్దార్ పటేలు జాంఛలనుసరించి యీ గుడు అంగీకరించిన్నాల ంగుకు శ్రీదయాభాయ్ పటేలు శ్రీమతి మణిబెన్ పటేలు చింతించుచున్నారు.

ఆంధ్ర కాంగ్రెస్ 'డెమాక్రటిక్ ఫ్రంట్'

వ్యవస్థాపనకు ఉపసంఘ నియామకం

చెన్నపట్నం డిసెంబర్ 21: కోటంగుంటూరి ప్రకాశంపంతులుగారి అధ్యక్షతన డెమాక్రటిక్ ఫ్రంటు ఆంధ్రప్రాంతి సంఘమును నిన్న పాయంత్రం జాన్ జానీఖాన్‌రోడ్డు నెం 180 కార్యాలయమందు సమావేశమై ఆంధ్రమండలములందంతటా తాలూకా గ్రామ సంఘాలను స్థాపించి వ్యవస్థాపన కార్యక్రమమును కొనసాగించుటకు ఒక వ్యవస్థాపక సంఘమును స్థాపించిరి క్రియాశీలు బులుసు పాండురంగారావు, సూర్యనారాయణమూర్తి బి రఘునాథరెడ్డి ఎ రామచంద్రారెడ్డి, కసుం వెంకట్రామయ్య ఎం నరసింహం కడప కోటిరెడ్డి పాలేటి గురువులు ఎస్ నాగప్ప, సుబ్బరామశాస్త్రి, ఎం ఆర్ తిలక్ పి అదినారాయణ, పి జయరాం, పొన్నేరి రామకృష్ణయ్య బి ఎస్ శర్మ మున్నగువారు సభికులు హాజరైరి

తొలుత ప్రకాశంగారు జిల్లాపరిస్థితులను సింహావలోకనము చేయుచూ, తమను ఐక్యమత్యమునకు పడుముక్కటుకు పనిచేయుమన్న సర్దార్ వల్లభభాయ్ పటేల్‌గారు దివంగతులగుట విచారకరమనియు తామెంతి కృషి చేసినను అదివరి వర్గంవారు కలసికొనవలదను తమ యత్నములు ఫలించలేదనియు, దేశంలో ఐకమత్యం నిమిత్తం, ప్రజలకోసం తమ కెన్ని అవమానములు ఎదురువచ్చినను కంఠంలో ప్రాణం ఉన్నంతవరకు తమ శక్తియుక్తులను దేశం కొరకు అర్పించి పనిచేయుచుండగలమనియు చెప్పిరి. డెమాక్రటిక్ ఫ్రంటు వ్యాప్తి పథ్యములతో పనిచేసి గ్రామగ్రామానికి సంఘములను స్థాపించవలెనని హెచ్చరించిరి మంత్రులపై ఆరోపణలు కాపనపథిలో చర్చను సూర్చి కొంతి తడవు ముచ్చటించిరి

ఈ సంస్థపేరు మార్చవలెనని ఒకరు సూచించగా పంతులుగారు పేరులో పెన్నిధి లేదనియు, అంతా కాగానపనిచేసినా పేరు ఏది పెట్టుకున్నా ఫర్వాలేదనియు సమాధానమిచ్చినటుల తెలియుచున్నది తిటస్థంగా అంటముట్టకుండా ఉంటున్న కొందరు వ్యక్తులచేత్లు సూచించి వారిసంగతి ఏమని అడుగగా వ్యవహారం అంతా పర్యంగా నడువగలదనియు, ఇంకొకరినిమార్చి అడుగక ఎవరి పని వారు చేసుకుపోతే చిక్కులు ఉండవనియు చెప్పినటుల తెలియుచున్నది

అనంతర భారతనిర్మాత ఆపర బిస్మార్క్ అయిన సర్దార్ పటేల్ మృతికి, అరవిందుల మృతికి సంతాప సూచకముగా సభవారు తీర్మానములు చేసి రెండునిముషములు నిలబడి ప్రార్థనకావిరి ఢిల్లీ కార్యాలయ సర్కులరు వినపరించి తాలూకా, గ్రామసంఘముల స్థాపన కార్యక్రమం పూనిమిత్తం ఆయా జిల్లాలలో వ్యవస్థాపన కార్యక్రమం పూనించుటకు ఈ క్రింది సభ్యులు నియమింపబడిరి:

బళ్లారి—శ్రీ తిమ్మప్పచెట్టి (జిల్లా కాంగ్రెస అధ్యక్షులు)

అనంతపురం—శ్రీ బి వెంకటస్వామి

కర్నూలు: సి యస్ కంటి కంకరరెడ్డి బి చిన్నపారెడ్డి ఎస్ జగప్పగారలు

కడప కడప కోటిరెడ్డి, కంభంరెడ్డిగార్లు

చిత్తూరు: ఎ రఘుశాంతరెడ్డి పి సుబ్బరామదాసు, ఎం ముత్యాలురెడ్డి, ఎం. సుబ్రహ్మణ్యరాజాగార్లు

గుంటూరు శ్రీయుతులు ఎన్ వి ఎల్ నరసింహారావు, బాచిన సుబ్బారావు జేతి వెంకటచలపతిరావు బల్లపాటి వెంకటేశ్వరరావుగారలు.

కృష్ణా అప్పట్లకోట, పిడిపాటి మాధవరావు ఎం వెంకటేశ్వరరావు, అయ్యదేవర కాళేశ్వరరావుగారలు

పశ్చిమగోదావరి: కొమ్మారెడ్డి సూర్యనారాయణ భూపతిరాజు సుబ్బరాతిరాజు ఎన్ వి. వి శేషావతారం, జగన్నాథరాజు డా॥ ఎం వెంకటనరసింహం, కసుం వెంకట్రామయ్యగారలు

తూర్పుగోదావరి: డా॥ ఎ బి కాగేశ్వరరావు, పడింపలి రామభద్రరాజు ద్రోవిడి లింగరాజు, డి. పుల్లయ్య కొరాజ లింగేశ్వరరావుగారలు.

విశాఖ: కొల్లూరు వీరభద్రరావు అల్లు జోగినాయుడు, పాలేటి గురువులుగారలు

ఉత్తరవిశాఖ: కప్పగంతుల సుబ్బారావు కె పున్నయ్య, కె నారాయణ గారలు

నెల్లూరు: వాణిశ్రీ వెంకటేశ్వరరావ్గారు, బి ఎస్ శర్మ పొలదుసు అదినారాయణ, ఎం ఆర్ తిలక్, పొన్నేరి రామకృష్ణయ్య బి కృష్ణారావు పి ఆర్ గోవిందస్వామి, ఇస్సా వెంకట్రామయ్య ఎం సీతారామయ్యగారలు

జనవరి ఏడవ తేదీన మధ్యాహ్నం రెండు గంటలకు తిరుపతిలో ఆంధ్రప్రదేశ్ ఘంటు వర్కర్ల సామాన్యసభ్యుల పరిషత్తు జరుపుటకు తీర్మానింపబడింది

ప్రకాశంగారు

మదరాసు, డిసెంబరు 21: శ్రీ ప్రకాశం పంతులు గారు, నేడు రాత్రి కారులో చిత్తూరుపోయి రేపువయం కె పరూగు పర్యటగ అక్కడ 30 తే జరగుండి జనవరి 1 వ తేదీ మదరాసు మరలివస్తారు

కాంగ్రెసు అధ్యక్షునికి జబాలు పంపుటకు గడువు 24 వ తేదీవరకు ఉన్నది కనక తెలంగాణానుండియే వారికి సమాధానం పంపెదనని, కాంగ్రెసుపార్టీ కాయకునికి గూడ అక్కడినుండే జబాలు పంపెదనని పంతులుగారు ఆంధ్రపత్రిక ప్రతినిధి ఎందర్నింతగ తెలిపిరి

అభివృద్ధి ప్రణాళికలు

—(o)—

పైలట్ ప్రాజెక్టుల స్కీము

ముద్రాసు, డిసెంబరు 20: ప్రత్యేకరాష్ట్రాన్ని కొన్ని ప్రాంతాలలో అభివృద్ధి ప్రణాళికలను కేంద్రీకరింపజేయుదానికిన్ని ఆ ప్రణాళికలను ఇవ్వడానికి ఉపయోగానికి లేదదానికిన్ని ఒక 'పైలట్ ప్రాజెక్టు' నిర్మాణానికి పి ఎల్ ప్లానింగు కమిషనువారు తలపెట్టినట్లు మీ టి ఐ జారికి అధికారభార్యకంగా ఇవాళ ఇక్కడ తెలియవచ్చింది

సమగ్రమైన అభివృద్ధి పథకాలను తీర్మానించేటప్పుడు ఆ ప్రణాళికల నిర్వహణ సందర్భంలో అనుభవానికివచ్చిన లోపాలేవైనా ఉన్నట్టయితే వాటిని దిద్దుకోవడానికి ఇది కమిషనువారికి తోడ్పడుతుంది

అధికారవర్గాల్లోని ఒకానొక ప్రతినిధి చెప్పిందాన్నిబట్టి, వారి ప్రణాళికల ఉపయోగానుపయోగాలెట్లాఉంటాయో తెలుసుకోవడానికి పిలిచేటట్టి ఈ ప్రతిపాదనకు ముద్రాసు ప్రభుత్వంవారు తాత్కాలికంగా ప్పదిల తెలిపినట్లే తెలుస్తున్నది

ఆ ప్రతిపాదన రోడం మేకొన్ని ప్రత్యేక ప్రాంతాలను ఎన్నుకోవడమూ, అక్కడి రాష్ట్రప్రభుత్వాల స్థానిక ప్రజల సహకారంతో తిండి, బట్ట కుటీరపరిశ్రమలు మొదలైనవాటి విషయమై ఇప్పుడున్న ఉత్పత్తి అంతస్తును రెట్టింపు చేయడానికి ఉపయోగపడే ప్రణాళికలను చేపట్టడమున్నూ, ఇంగుకు కావలసిన మంచినిపుణులైన పాంతీయ సిబ్బంది యథాశక్తిగా అభివృద్ధిచేయబడుతుంది విభిన్నప్రణాళికలకూ పరస్పర అనుకూల్యం తప్పకుండా లభించేటట్లు చేస్తారు.

అనుకొన్న గడువు అంగానే అంతివరకూ సాధించిన ఫలితాలు 'రిపోర్టు' నడిపిస్తారు ప్రణాళికలను నిర్వహించడంలో అవసరమైనవాటికి పట్టిన చిక్కులన్నీ గమనికకు తీసుకొని గమనించడమవుతుంది తిదుపరి యాబద్ధేశ పర్యాప్తంగా గ్రామాభివృద్ధి కార్యక్రమాలను సిద్ధం చేయనప్పుడు ఈ అభివృద్ధి ప్రణాళికలన్నిటిని యథోచితంగా సంస్కరించడమవుతుంది

ప్రస్తుతం శీఘ్రమైన గ్రామాభివృద్ధి ప్రణాళికలు కొనసాగుతున్నట్టి ముద్రాసురాష్ట్రంలోని రెండు జిల్లాలు—ఒకటి ఆంధ్రలోనూ, ఇంకొకటి తమిళనాడులోనూ—బహుశా ఈ పరిశీలనకు గాను ఎన్నుకోబడవచ్చును

'ప్రపంచ పరిస్థితి నిరాశా జనకంగా లేదు'

జనరల్ ఐసెన్ హోవర్ ఉద్ఘాటన

డెన్వర్ (కొలారెడో) డిసెంబరు 20 "ప్రస్తుత పరిస్థితి 1942 లోని పరిస్థితి అంతనిరాశాజనకంగా లే" దని పశ్చిమ యూరపు సర్వసైన్యాధ్యక్షుడు జనరల్ డ్వైట్ ఐసెన్ హోవర్ నేడిక్కడ పత్రికా విలేకరుల సమావేశంలో ప్రకటించాడు "అమెరికనులు తిరిగి ఐకమత్యం పెంపొందించుకుని కృషి చేయవున్నారని ఆశిస్తున్నట్లు ఆయన చెప్పాడు

ఇకముందు పరిస్థితి చక్కబడుతుందని విశ్వసిస్తున్నట్లు ఆయన నొక్కి చెప్పాడు

క్రిస్టమస్ ఇక్కడి గడపడానికై ఆయన తన తితో ఇక్కడికి వచ్చాడు. ఆయన మంగళ వారంవాడు వాషింగ్టన్ కు బయలు దేరతాడు

ట్రూమన్‌కు సందేశం

జనరల్ ఐసెన్ హోవర్‌కు విన్నటి రోజు పంపిన లేఖలో "ఆయన నియామకాన్ని దేశంలోని ప్రజలందరూ హృదయ పూర్వకంగా ఆమోదిస్తున్నా" రని అధ్యక్షుడు ట్రూమన్ తెలియ పరచాడు

ఆయన తన లేఖలో ఇంకా ఇలా వ్రాశాడు: "ప్రపంచంలోని స్వాతంత్ర్య కాముక ప్రజల దరు మీ కృషి సఫలం కావాలని కోరుతున్నారు.

"సర్వ సైన్యాధ్యక్షుడుగా మీకు నియమింపవలసినదని ఉత్తర అట్లాంటిక్ సంధి దేశాలు కోరడంవల్ల మీ కృషికి యావద్భక్తితో తోడ్పడతామని అ దేశాలు శపథం చేసినట్లయింది

"మీ మాతృభాష్యతా నిర్వహణలో అట్లాంటిక్ సంధిసంస్థ మీకు త్వరలోనే ఆదేశాలు పంపిస్తుంది.

"మీకృషికి అవసరమైనంతవరకు యూరపులోని అమెరికా పదాతి దళాన్ని బలాలను, తూర్పు అట్లాంటిక్ సమాఖ్యరాష్ట్రాలను మీ అధీనంలో ఉంచడమైనది"

బ్రిటిషు కిరీటం

పార్లమెంటులో ప్రశ్నకు మంత్రిగార్డిల్ సమాధానం

న్యూఢిల్లీ డిసెంబర్ 20 సెంట్రల్ పార్లమెంటరీ వ్యవహారాలలోని ప్రధాన సమస్యపై ఉన్న 'బ్రిటిషు కిరీటాన్ని త్వరలోనే తొలగించడ మాలోచించిందని ఆచార్యుల గారి ప్రశ్నకు ఇవాళ మంత్రి గార్డిల్ గారు సమాధానమిచ్చారు.

రష్యాలో నౌకాబల విస్తరణ

లండను డిసెంబరు 19 'టేస్ట్ పైటింగ్ షిప్స్' అనే రబడకు ఇవాళనే పంపబడిన కొత్తప్రచురణమట్టి దేశరక్షణకు మూడగాలుగా ఆవశ్యమైనంతకంటే ఇదివరకే అత్యధికంగా ఉన్నట్టి తన నౌకాబలాన్ని ఇంకా పెంచడానికి రష్యా గ్రద్దపట్టిందని తెలుస్తున్నది.

ప్రపంచంలోని నౌకాబలాలను గురించిన అధికారరూపకమైన ఈ వార్షికపర్యాలోచన పోవియట్ నౌకాసంపత్తి అంచనాలిస్తూ గత జూలైలో 80 జాట్ల 85 800 టన్నుల ఒక యుద్ధనౌక నిర్మాణానికి ఏర్పాటయిందనీ, దానికి 16 అంగుళాల తుపాకులు అరూచిన్న విమాన విధ్వంసక తుపాకులు అరవయ్యి రెండు బాటరీలా ఉన్నట్టు, దానికి పోదరిలాంటి నౌక ఒకటి గత మార్చిలోనే నీళ్లలో మునిగినట్టు, మూడవది అంతకన్నా కొన్ని పెద్దది స్టాపులో ఉన్నట్టు నిరూపించింది ఇదివరకే రష్యాకు 16 కొప్ప క్రూయిజర్లూ 100 డిస్ట్రాయర్లూ, డిస్ట్రాయరుకంటే టార్పెడోబోటులూ ఉన్నట్లు, లేదా త్వరలో కొ ఉంపజోయేటట్లుకూడా అది నిరూపించింది.

సోవియట్ జలాంతర్గాములు ఇప్పటికే 350 370 జాతా ఉన్నట్టు, మరి 170 నిర్మాణంలో ఉన్నటుకూడా అందజా వేసింది 1951 డిసెంబరుజాటికి ఎలాగైనా పరిపర్వసిద్ధమైన జలాంతర్గాముల సంఖ్య 1000 కి ఎగబ్రాకవలెనని సంకల్పింపబడింది

ఇదికాక మందుసుందు గమలను కదజల్లే రకపు జలాంతర్గాములు మరి 75 రష్యావున్నవనీ కక్కుకుకల జలాంతర్గాము నౌకలు అన్నీ సరిగా త్రిరకపు కి అయినవా, కాకుల కరిగీసులు కని పాతవాటినికూడా కొన్ని పెట్టుకొనియున్నదనీ, పాతవాటిని పారవేసే అభిప్రాయమే దానికి లేదనీకూడా ఆ గ్రంథం తెలుపుతున్నది

ఆగ్నేయాసియా ఆర్థికాభివృద్ధి

ఆస్ట్రేలియా 250 లక్షల పౌన్లు సహాయం చేస్తురీదట

సిడ్నీ డిసెంబరు 20: వచ్చే ఏడాది జూలైనెలనుండి 1957 జూలైవరకు ఆగ్నేయాసియా సహకార ఆర్థికాభివృద్ధికి ఆస్ట్రేలియా 2 50,00 000 పౌన్లూ (రూపాయలు 38 33,50 000 రూపాయలు) ఇస్తుందని ఆస్ట్రేలియా విదేశాంగమంత్రి పెర్సీ స్పెండర్ నేడు ప్రకటించాడు.

ఆయన ఇంకా ఇలా ప్రకటించాడు "మొదటి సంవత్సరంలో ఆస్ట్రేలియా 70 లక్షల పౌన్లు ఇస్తుంది. కామన్వెల్త్ పాంతీయ సహాయ కార్యక్రమాన్నుపరించి ఆస్ట్రేలియా ఇంతవరకు 85 లక్షల ఆస్ట్రేలియన్ పౌన్లు ఖర్చుచేసింది దీనికి అదనంగా పై మొత్తం ఖర్చు చేయడం జరుగుతుంది.

"ఇంతకన్న అధికంగా సహాయం చేయలేకపోయినందుకు ఆస్ట్రేలియా చింతిస్తున్నది

"ఆగ్నేయాసియా అర్థికాభివృద్ధికి కామన్వెల్తురాజ్యాల పాంతసంపత్తి పరిపోదు ప్రదేశంలో ఇతర ప్రజాస్వామ్యదేశాల సహాయం అవసరం"

కామన్వెల్తు రాజ్యాల్లో భారతసైన్యాధికారుల శిక్షణ

న్యూఢిల్లీ, డిసెంబరు 20 భారతదేశానికి చెందిన భూసేనాధికారులు కామన్వెల్తు రాజ్యాలలోని సైనిక శిక్షణ కేంద్రాలలో ఉన్నతశిక్షణపొందే నిమిత్తం త్వరలో వెళ్ళనున్నారు

బ్రిగేడియర్ పి ఎన్ గ్యానీ బ్రిటిష్ లోని ఇంపీరియల్ రక్షణ కళాశాలకు లెఫ్టినెంట్ కర్నల్ పాఫిల్ ఇమాన్, లెఫ్టినెంట్ కర్నల్ ఎస్ కె కార్లా, మేజరు ఎన్ ఎల్ సంధా బ్రిటన్‌లో కాంబర్లోఉన్న స్టాఫ్ కళాశాలకు పదేపదాలు లెఫ్టినెంట్ కర్నల్ ఎస్, కె సిన్హా ఆస్ట్రేలియాలోని స్టాఫ్ కళాశాలలో చేరతాడు భూమిమాత యుద్ధ విధానాలలోను, విమాన విధ్వంసక విధానాలలోను శిక్షణపొందే నిమిత్తం లెఫ్టినెంట్ కర్నల్ సుహేందర్ సింగ్ ఇదివరకే బ్రిటనుకు బయలుదేరాడు మరి కలుగురు త్వరలో బ్రిటన్‌కు బయలుదేరతారు.

నిడదవోలు

ఆంధ్రరాష్ట్ర కవిరాజ్ వైద్యుల సంఘ వసూ పరిషత్ స్వామీప్రజ్ఞానందగారి అధ్యక్షతన పరిషత్తుల చిదానందగారి క్రమంలో జరిగిన అధ్యక్షుడు వి. శివయ్యశాస్త్రి భాగవతుల సత్యనారాయణమూర్తి, కె సత్యనారాయణ శర్మ మ పూర్ణచంద్రరావు ప్రభృతులు వైద్యపరిశోధనలు గూర్చి ఉపన్యసించిరి యన రావుగారి సందేశములతో సభ ముగిసెను స్వామిజీ ప్రగతివిధులకు విందు చేసిరి

హరిజన కవి శ్రీ॥ వేలాయుధం కొండప్రద్రయ్యగారి స్మారక వర్ధంతి కింగవరం గ్రామంలో గోపరాజు వెంకటానందంగారధ్యక్షతన యిటీలల జరిగెను కందికొండ భాసుమూర్తి వాసి నాగేశ్వరరావు యిర్లపాటి వెంకన్నగార్లు ప్రద్రయ్యగారి కవిత్వమునుగూర్చి ఉపన్యసించిరి బొలుకొండ పెగమూర్తుదాసుగారి వందనములతో సభముగిసెను. స్వామి

కామన్వెల్తు సభతర్వాతే నెహ్రూ కరాచీప్రయాణం

1-వ పేజీ తరువాయి

పాకిస్తానుకు లేదని మీరు చెప్పడం ముదావహం

"పత్రికలలో ప్రచారం—ఇండియాలోని ప్రముఖవార్తా పత్రికలు ఢిల్లీ ఒడంబడికను బలపరిచినవి. కలకత్తా పత్రికలు కూడా తమ వైఖరిని మార్చుకున్నవి కాని పాకిస్తాన్ పత్రికలు ముఖ్యంగా 'డాన్' భారతదేశానికి విరుద్ధంగా ప్రచారం సాగిస్తున్నది. ఈ పరిస్థితి చక్కపడాలని నేను కోరుతున్నాను.

"తూర్పుబెంగాల్ తాత్కాలిక ప్రభుత్వము శ్రీ కె సి మిత్తర్ అధ్యక్షతన కింద కూర్చుబెంగాలీ తాత్కాలిక ప్రభుత్వ స్థాపన జరిగినట్లు ఒక పర్యాయం రహస్య రేడియో ప్రకటన జరిగింది ఈవిషయంలో పోలీసులు అధికారులు పరిశోధన జరిపారు కాని ఆతరువాత అప్రభుత్వ సరించి ఎట్టి వార్తలులేవు. పాకిస్తాన్‌కు విరుద్ధమైన కార్యములు ప్రయత్నాలు ఇండియాలో జరగడంలేదు. హిందూ, ముసిలింలోటాలు కాలములో సమామ్మదీయేతరులపై జరగ తీర్పులో నాలని ఢాక్కాలేడియో ఉద్బోధించింది ఇట్టి విషయాలను పరిగణించకూడదు

"పంజాబ్ కౌలులను పంజాబు విభజన సంఘం నియమించిన ఉపసంఘం నివేదికను ఇండియా అంగీకరించలేదు ఇండియా ఉపయోగించుకొనడానికి అధికార మున్నంతసేపటిని మాత్రమే మేము వినియోగించుకొనగలము.

1948 మే 4 వ తేదీ ఒడంబడికపై పాకిస్తాన్ ప్రతినిధులు సంతకాలు చేశారు దానిని మీరు కొనసడం ఆశ్చర్యకరంగా ఉన్నది— ఈ ఉభయ దేశాల ఇంజనీర్లు ఎరికలను పాగిందడానికి కూడా పాకిస్తాన్ ప్రతినిధులు అంగీకరించడంలేదు— ఈ ప్రాంతంలో నిర్మాణాలు జరిగే ప్రాజెక్టులవల్ల పాకిస్తానుకు నష్టమేమీ కలగదు— నేను ప్రతిపాదించి పట్టుగా మధ్యవర్తి సంఘ విచారణకు ఈ సమస్యను విడిచిపెట్టి పట్టయితే అది పరిష్కారం కాగలదు—

"కాంతికుల ఆస్తి ఇండియా సూచించినట్లుగా విచారణ సంఘం నియమించడం వల్ల ప్రయోజనం లేదని మీరు తలడం కోదగినదియంగా ఉన్నది.

నగరాలలోని ఆస్తులను విక్రయించి, పరస్పరం మార్పుచేసుకొనడానికి స్వాతంత్ర్యం ఉండాలని మీరు చేసిన ప్రతిపాదనవల్ల ఈ సమస్య సంతృప్తికరంగా పరిష్కారం కాదు

పంజాబ్ కౌలులను తగాదా పరిష్కారమయ్యే పర్యంతం దీనిని చర్చించడానికి మీరు విరాకరించడం కూడ ఆశ్చర్యంగా కలిగించింది.

'పాకిస్తాన్ ఆస్తులు—ఈ విషయాన్ని నేను త్రోసిపుచ్చానని మీరు చెప్పడం న్యాయంకాదు. ఇండియాకు పాకిస్తాన్ తాయిలనిధి మొత్తాలు ఉన్నవి ఈ విషయాలన్నటిని ప్రత్యేకంగా పరిశీలించడం కన్నా పేర్పపర్యాయం చర్చించడం మంచిది. అంతే కాదు. ఈ విషయంలో చాలకాలంగా రాయబారాలుకూడా జరుగుతున్నవి. ఈనెల 18 వ తేదీని ఈ విషయాలపై చర్చించే నిమిత్తం ఈ ఉభయ దేశాల ప్రభుత్వ కార్యదర్శుల సమావేశం జరుపమన్నాను (ఈ సమావేశం ప్రారంభమైన పంగతి పాఠకులకు విదితమే) ఈ ఉత్తరప్రత్యుత్తరాలను మీరు కూడా ప్రకటించవచ్చును"

గ్రామాలలో రేషనింగు రద్దు నిర్ణయం

1-వ పేజీ తరువాయి

అమలులో వుంటుంది

లోటుజిల్లాలు మద్రాసు మలబారు నీలగిరులలో ప్రస్తుతపు విధానములో మార్పు లేమీ వుండవని తెలుస్తుంది—

లోటు జిల్లాలలో వచ్చేపంటలను కూడు కొని గ్రామ రేషనింగ్‌ను, తీవ్ర కేటాయింపు ఎత్తివేయుటకు ప్రభుత్వమువారు నిర్ణయించినట్లు తెలియచున్నది— అన్ని జిల్లాలలో ఆహారధాన్యముల కంట్రోలు, ధరల కంట్రోలు పుత్తడివులు అమలులో వుండెగలవనికూడ తెలియచున్నది—

ఇండియా ప్రభుత్వమువారు ముదలాసుకు లక్షల టన్నులు చాలా వనియు తిలు కి ఔన్సుల బియ్యాన్ని కి ఔన్సుల ఇతరధాన్యములెక్కన్ 7 88 లక్షల టన్నులు పప్పులు అరకొరదుమన్నామని ఆహారమంత్రి ఈ సందర్భములో ఎక్కువగ పపంచ పని మరొకఅభ్యర్థన పంపదలచినా వారు తెలిపిరి—

బియ్యముకేవలమే పెంచే అవకాశమున్నదాయని అడుగగా కి ఔన్సు చొప్పున తెలిపి కి ఔన్సు పప్పు నియు సాధ్యమైనంత త్వరలో బియ్యము కేవలమే పెంచగలమని ఆశించుచున్నామని ఆహారమంత్రి తెలిపిరి—

బ్రిటిష్ పునరాయుధ ధారణ కార్యక్రమం

ఋణాలు తీసుకొనకూడదని ఆర్థికమంత్రి ప్రకటన

లండన్, డిసెంబరు 20: బ్రిటిష్ పునరాయుధధారణ కార్యక్రమం అమలుపరచడంలో "ఋణాలు తీసుకొనే నిమిత్తం లేకుండా మనకున్న ధనాన్ని ఖర్చుచేసుకోవా"లని బ్రిటిష్ ఆర్థిక శాఖామంత్రి హ్యూగ్ గెయిట్ స్కెల్ శేటి శాత్రి ప్రకటించాడు.

ఎసుమతి పరిమత్తు శ్రీ సమ్ పిందులో ప్రసంగిస్తూ గెయిట్ స్కెల్ ఇంకా ఇలా చెప్పాడు: "మనం త్వరలోనే పునరాయుధధారణ చేయాలి

"మనం ఇప్పటికే సాధించిన ఆర్థిక స్వాతంత్ర్యాన్ని కాని, అభివృద్ధి చెందుతూ ఉన్న ఆదాయాలను కాని నాశనం చేసుకోకూడదు పారిశ్రామికాభివృద్ధికి భవిష్యత్తులో కావలసిన కొత్తయంత్రాలు, పరికరాలు సరఫరాను తిగ్గించుకొనకూడదు.

"అందువల్ల ఈ పరిస్థితులన్నిట్నీ మనకు చేయగలిగినంత మట్టు కి పునరాయుధధారణ కార్యక్రమాన్ని అమలుపరచడానికి పూనుకోవాలి"

తంట్రోల్సుఅమలు పరచడానికి అధికవ్యయం

లండన్, డిసెంబర్ 20 బ్రిటిష్ పునరాయుధధారణ కార్యక్రమానికి వచ్

రైల్వేలకు 22 కోట్ల ధనం అదనపు మంజూరు

40 కోట్లకు పైగావున్న ఇతర డిమాండులపై భారత పార్లమెంటులో చర్చ

న్యూఢిల్లీ డిసెంబరు 20: రైల్వేల కింద 22 కోట్ల సప్లిమెంటరీ గ్రాంటును ఇవ్వటానికి భారత పార్లమెంటు నేడు అంగీకరించింది. 40 కోట్లకుపైగా ఇతర సప్లిమెంటరీ డిమాండ్లమీద చర్చను ప్రారంభించి దీ పభాధ్యక్షుడు కోరికమీద, ఆర్థికమంత్రి చేతముఖ్ ప్రభుత్వ పొదుపు పథకాన్ని విమర్శిస్తూ ఒక ప్రకటనచేయటానికి అంగీకరించారు. ఈ ప్రకటన రేపు జరుగనుందని తెలుస్తున్నది.

రైల్వేల భారాలు గురించి వ్యవహరిస్తుందని ఆర్థికమంత్రి ఇచ్చిన హామీ సంతోషకరంగా కాకుండా పోయిందనీ, ఆర్థికమంత్రి ఏ విధమైన తోడ్పాటు కొట్టుమీటాడుతున్నట్లు కనిపిస్తున్నదనీ బి. ఎల్ సోంధీ మిశ్రా మొదలైన సభ్యులు విమర్శించారు.

రైల్వేలకు గ్రాంటు

రైల్వేమంత్రి గోపాల స్వామి అయ్యంగార్ రైల్వేలకోసం 22 కోట్ల రూపాయలకు సప్లిమెంటరీ గ్రాంటును ప్రతిపాదిస్తూ ఈ అదనపు ఖర్చులు తప్పించుకోవటానికి వీలులేనివనీ అధికాదాయ ఉపశమన, భద్రతాశాఖల పచ్చిన ఖర్చులకోసమనీ వాటిని వివరించారు. ఈ ప్రతిపాదనమీద ఎవరూ కోత తీర్మానాన్ని ప్రతిపాదించలేదు.

సప్లిమెంటరీ గ్రాంటు 22 కోట్లలో ఈ కింది పద్దులు కొన్ని ఉన్నవి: సంస్థాన రైల్వే ఉద్యోగులకు వేతనసవరణ నియమాలను వర్తింప చేయటానికి 102 లక్షలు ఉద్యోగులకు ఇళ్లు, వైద్యశాలల్లో పచ్చిన ఖర్చులకోసమనీ, వాటికింద 10 కోట్లు, రైల్వేల నిర్వహణకు మిగిలిన ఇవ్వబడుతుంది.

ఉద్యోగులకు వైద్యశాలలు, పాఠశాలలు, ప్రమాదాలకు తోడయిన కుటుంబాలకు పరిహారం, ప్రమాదాలకు తోడయిన కుటుంబాలకు పరిహారం మొదలైన అధికారులు అజాగ్రత్తవల్లవచ్చే ఖర్చులు కావనీ, అవి నిర్వహణ మైనవనీ గోపాల స్వామి అయ్యంగార్ అన్నారు.

నిర్వహణఖర్చు తగ్గింపు

రైల్వేలకు కలిగేనష్టం పూడ్చుచేయటానికి చేస్తున్న కృషి కొంత ఫలించినదనీ నిర్వహణవ్యయాన్ని 79 4% నుంచి 78 1% కి తగ్గించగలిగామనీ సప్లిమెంటరీ గ్రాంటు ఖర్చు అయినప్పటికీ నిర్వహణవ్యయాన్ని 71 2% కి తగ్గించగలమని నమ్ముతున్నామనీ ఏడాది చివరకు రైల్వేల పనితీరుకన్నా లాభదాయకంగానే ఉండగలవు. జనరల్ రెవిన్యూకిచ్చే వాటా ఎంతమాత్రమూ తగ్గించబడదు" అని ఆయన హామీ ఇచ్చారు.

ఫ్రాంక్ అంతోనీగారు మాట్లాడుతూ రోజు రన్నింగ్ శాఖ సిబ్బంది ఇళ్లపరిస్థితి చాలా హీనంగా ఉన్నదనీ, ఎం. ఎస్ ఎస్. ఐ రైల్వేలలో ఇది మరీ ఎక్కువగా ఉన్నదనీ అన్నాడు. పండితకుంజ్రూ మాట్లాడుతూ రైల్వే వర్కుషాపులు ఎట్లా పనిచేస్తున్నదీ తెలుసుకోవలసిందేనని గోకుల్ భాయ్‌భట్ గారు ప్రయాణీకులకు వైద్యశాలలు కలిగించటం మహా అవస్యంగా జరుగుతున్నదని విమర్శించారు.

రైల్వేమంత్రి తర్వాత జవాబిస్తూ కార్మికులకూ, ఉద్యోగులకూ గృహనిర్మాణాలు కలిగించటమే ప్రభుత్వ ధ్యేయమనీ రైల్వే వర్కుషాపులు గత 11 సం॥న్నరాలుగా పనిచేస్తున్నదనీ, ఇక మంచి మోటారు గేజ్ మార్గాలమీదకూడా ఎక్కువశ్రద్ధ వహించబడుతుందనీ అన్నాడు.

సప్లిమెంటరీ గ్రాంటు ఆమోదింపబడ్డది.

తదితర డిమాండ్లు

అనంతరం ఆర్థికమంత్రి ప్రతిపాదించిన తదితర డిమాండ్లపై వేడి చర్చ ప్రారంభించింది. ఈ సప్లిమెంటరీ డిమాండ్లన్నింటి మొత్తం [illegible] కోట్లకుపైగా ఉన్నది ఇందులో 16 [illegible] లక్షలు సైన్యానికి 7 కోట్ల 40 [illegible] కాందిశీకుల పథకాలకూ, 4 కోట్ల 68 లక్షలు రక్షణ నిర్మాణాలకూ ప్రత్యేకించబడ్డది.

ప్రొ॥ కె. టి. షా డిమాండ్లను వివరించమని కోరగా ఆర్థికమంత్రి జవాబిస్తూ డిమాండ్లకు ఒక పథకం అంటూలేదనీ మామూలు బడ్జెట్‌లోవలె సప్లిమెంటరీ డిమాండ్లను వివరించటం అసాధ్యమనీ అన్నాడు. దానిమీద బి. ఎల్. సోంధీ, బి. జాస్ ప్రభృతులు ప్రభుత్వం పొదుపుచేస్తుందన్న హామీలు నిరుపయోగం అవుతున్నవనీ ఖర్చులనూ, ప్రభుత్వ పొదుపు విధానాన్నీ వివరిస్తూ ఆర్థికమంత్రి ప్రకటన చేయాలనీ కోరారు.

సభాధ్యక్షుడుగా ఉన్న జాకీర్ హుసేన్ భోజనవిరామ "అవసరం వచ్చినప్పుడు కొన్ని అంశాలను కలిపి చర్చించవచ్చు" అన్నాడు. దీనిమీద రేపు చర్చ సాగుతుంది.

తత్వజ్ఞానానికి భారతదేశం పుట్టినిల్లు

కలకత్తా సభకు నెహ్రూ రాజేంద్రబాబుల సందేశం

కలకత్తా డిసెంబరు 20. అధ్యక్షుడు డా॥ రాజేంద్రప్రసాద్ గారు నేడిచ్చిన ప్రారంభమైన భారత తత్వజ్ఞాన మహాసభ రజతోత్సవ సమావేశములకు సందేశమంపుతూ భారతదేశము తత్వశాస్త్రమునకు పుట్టినిల్లని చెప్పుచున్నారు. గాంధిమహాత్ముని ప్రేరణపై భారతదేశము యితరుల మార్గాలకోసమే మహత్తరమైన సత్యాగ్రహ సిద్ధాంతమును ప్రవేశపెట్టెనని, ఈ సిద్ధాంతాన్ని స్థానమును అంగుళల కలిగిన అద్భుత ఫలితములను ప్రపంచము చూచియే యున్నదని అధ్యక్షుడు చెప్పుచున్నాడు. మా ఫిక్ జీవితమునందలి అన్ని శాఖలలోను దానిని వర్తింపజేయుటవల్ల కలుగు ఫలితములు, దాని సృజనశక్తి ఇంకను కనుగొనబడలేదని, వాటిని కనుగొని ప్రపంచమునకు వివరించి చెప్పవలసి యున్నదని భారతదేశ క్షేమమునకును ప్రపంచ క్షేమమునకును అతి ముఖ్యమైన ఈ పవిత్ర కర్తవ్యమును చేపట్టుటకు తత్వజ్ఞాన పథికులు భారతీయ తత్వశాస్త్రజ్ఞులను ప్రోత్సహించవలసి యున్నదని అధ్యక్షుడు చెప్పుచున్నాడు.

పండిత నెహ్రూ సందేశము

పండిత నెహ్రూగారు సందేశమంపుతూ సమస్త మానవుల పరిష్కారములో తత్వజ్ఞానము ముఖ్య పాత్ర వహించవలసి యున్నదనీ, ఆ తత్వశాస్త్రజ్ఞులు తమ తత్వజ్ఞానమును ప్రజల జీవితి సమస్యలకు సంబంధించవలెనని పండితుడు కోరుచున్నాడు.

ప్రజల శాంతి స్వాతంత్ర్యాలు

అమెరికన్ నేత ట్రూమన్ సం

వాషింగ్టన్ డిసెంబరు 20 క్రిస్మసు పండుగ సందర్భములో అమెరికను సేనలకు అమెరికా ప్రెసిడెంటయిన ట్రూమను యిచ్చిన సందేశమును ప్రకటించెను

"రాబోవు సత్ఫలితములందు ప్రపంచ రాజ్యములన్నియు కోరుచున్నటువంటి స్వాతంత్ర్యము స్వేచ్ఛ న్యాయము సిద్ధించుటకు గాను అని ఎక్కువ సమీపస్థలములు కావలసిన అనించుచున్నాను

ఈ క్రిస్మసు పండుగ దినములలోను మీలో చాలామంది దూరదేశములకు పోవుట తటస్థించగలదు. మీకు అత్యంత ప్రేమాస్పదులైన వారిని విడిచిపోవలసినవారు కనుగుట అట్టి ఆత్మజనులలో మీకుగల అనురాగబంధములవల్ల యీ పండుగదినములు మరింత ప్రీతికరము లగుచున్నవి మీరు ఎక్కడ ఉన్నప్పటికీ మీ ధర్మములను మీరు నిర్వర్తించుటవల్లనే స్వతంత్ర ప్రజలైన మీరు శాంతికాము లందరికీ అండగా నిలబడగలరు క్రిస్మసు పండుగ నిజపరమార్థము మీకు అనుభవైక వేద్యమగుగాక!

ఆసియాలో పొగాకు ఉత్పత్తి అమెరికన్ ఆసక్తి

వాషింగ్టన్ డిసెంబరు 20: దక్షిణ, ఆగ్నేయాసియా ప్రాంతాల్లో పొగాకుఉత్పత్తి మార్కెటింగ్ పద్ధతులను అమెరికా పరిశీలించుట మొదలుపెట్టిందని అమెరికన్ వ్యవసాయశాఖ నేడు ప్రకటించింది. విదేశీవ్యవసాయ సంబంధాల కార్యాలయాధిపతి జార్జ్ హాస్లైన్ ఈ విచారణను నిర్వహిస్తాడు. ఇతడు కిందటివారమే లండన్ వెళ్లాడు

అమెరికా పొగాకుకీ, పొగాకు ఉత్పత్తులకీ ఆసియా దేశాల పొగాకు పంటలకూ పోటీనేర్పుతున్నది అనే విషయాన్ని తెలుసుకోటమే ఈ పరిశీలన ఉద్దేశం

హాస్లైన్ లండనులో ఉన్న పొగాకు వ్యాపార ప్రముఖులతో సంప్రదించి, ఆ తరవాత ఇండియా, పాకిస్థాన్ ఇండోనీషియా హాంకాంగ్, ఫిలిప్పీన్స్‌లలో పర్యటన చేస్తాడు.

రష్యా ఉపగ్రహ రాజ్యాలకు సరుకు రవాణాల నిషేధం

వాషింగ్టన్, డిసెంబరు 20 యుద్ధానికి అవసరమని ప్రభుత్వం ప్రకటించే సరకులను అమెరికా దిగుమతులు కాని నాశనాలు కాని పోలియట్ కూటమిలోని ఏ దేశానికి రవాణా చేయకూడదని అమెరికా వాణిజ్య శాఖ నేడు నిషేధించింది

ఈ నిషేధం బ్రిటిషు వలసప్రాంతమైన హాంకాంగ్, పోర్చుగీసు వలస ప్రాంతం మకావోలకు కూడ వర్తిస్తుంది

నేటిప్రపంచలోం భారతదేశ నైతికనాయకత్వం

యు ఎ కాంగ్రెస్‌వాదులసభలో రాజాజీ ఉద్బోధ

లక్నో డిసెంబరు 20 "ధర్మసంస్థాపనములో భారతదేశము ప్రముఖపాత్ర వహించునని యావత్ ప్రపంచము ఆశలుపెట్టుకొనియున్నది. గాంధిమహాత్ముని అనుచరులకు మీరు ఈ ధర్మసంస్థాపనోద్యమములో మీ విధ్యుక్తమును నిర్వర్తింపవలసి యున్నది అని శ్రీ సి. రాజగోపాలాచారిగారు నేడు ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ సభా కాంగ్రెస్ పక్ష సభలో ఉపన్యసించుచు ఉద్బోధించిరి ప్రపంచమునకు ధర్మమార్గము చూపుటలో భారతదేశము కీలకప్రాయము గానున్నదని అమెరికన్ రాజనీతిజ్ఞుడొకడు తనతో చెప్పినది అచారిగారు చెప్పినట్లు తెలియుచున్నది

"ప్రతి కాంగ్రెస్‌వాది, శాసనసభ్యుడైనను కాకపోయినను తాను జాతీయోద్యమాన్ని స్థాపనమవ దుండెనను విషయమును గ్రహింపవలసి యున్నది ఈ కారణముచేత బాధ్యతతో ప్రవర్తించుట ప్రతి కాంగ్రెస్‌వాది కర్తవ్యమగుచున్నది. కాంగ్రెస్‌వాదులలో క్రమశిక్షణము బిక్షము అత్యావశ్యకము కొన్ని సంవత్సరములనుండి కాంగ్రెసులకు అసూయయను మూతరోగము ప్రవేశించుచున్నది. ఇది దీర్ఘవ్యాధికాదు బహుశీఘ్రమైనది ఈ రోగమును కాంగ్రెస్‌వాదులు నిర్మూలించవలెను" అని అచారిగారు చెప్పిరి.

సర్దార్ పటేల్ కార్యాలయానికి రాజగోపాలాచారిగారి మార్పు

ఉపప్రధాని నియామక సమస్యపై ఢిల్లీవర్గాల భావన

ఢిల్లీ డిసెంబరు 19 ఇండియా పార్లమెంటు భవనములో ప్రధానమంత్రియగు నెహ్రూ కార్యాలయము ఉండేగదికి ఎక్కడనే ఉప ప్రధానియగు సర్దారు పటేలుగారి ఆఫీసుగది కలదు శ్రీ రాజగోపాలాచారిగారు సర్దారు పటేలుగారి ఆఫీసు గది లోనికిమార్చి కూర్చుండుటవల్ల లాబీవర్గములయందు ఒకవిధమైన సంతృప్తిభావము కలిగినది ఈ మార్పు ప్రధాని నెహ్రూగారి కోరికనుసరించియే జరిగినదని దరియాప్తులు చేయగా తెలిసినది.

ఈ మార్పు చాలా చిన్నవిషయముగానే కన్పించుచున్నదిగాని దీనివిషయమై రాజగోపాలాచారిగారి పరిపక్వమైన వ్యవహారజ్ఞానము అమూల్యమైనదనియు దానిని వినియోగించుకొనుట అత్యావశ్యకమనియు ఎండిటో నెహ్రూగారు చిన్నగా పేర్కొన్నట్లు తెలియవచ్చినది.

పై రీతిగా గది మార్పుచేయుటవల్ల రాజగోపాలాచారిగారు త్వరలో నే ఉప ప్రధానిగా నియమింపబడుటనే మాటను కన్పించుచున్నదని కొందరు భావించుచున్నారు కాని ఆ పదవికి మరొకరిని నియమించి ఆ భారీని ధరింపచేయుట జరుగునపాయని మరికొందరు శంకించుచున్నారు. ఎందుచేత పటేల్ సర్దారు పటేలుగారు కాంగ్రెసు పార్టీలో అసమానమైన గణ్యతకలవారగుట చేతనూ, వారికొక ప్రత్యేకగౌరవస్థానము కలుగుటకై ఆ పదవిని కల్పించదగినదనేది.

ఈ పదవికి అవసరమనితోచితే తిరిగి కొత్తవారిని నియమించకుండా ఆ పదవిని రద్దుచేసే అధికారము పండిత నెహ్రూగారికి కలదు కాని యీ విషయములో నెహ్రూగారి అభిప్రాయ మేమిటో నిర్ధారణగా తెలియనందున పార్టీవర్గాలలో ఊహాగానం ఎక్కువగా ఉంది. సర్దారు పటేలుగారి మరణమువల్ల ఏర్పడిన ఖాళీస్థానమును పరిపూర్తివారిని తొందరపడి నియమించారనే అభిప్రాయము మాత్రము ఇతరులమధ్యలో కలుగకుండా మాడ వలసియున్నది.

కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీలోని వారినిగాక బయటి వారిని మంత్రి పదవులకు తీసికొని వచ్చుట కాంగ్రెసీయులు కొందరియందు అసహనీయమని ఒక భావము ప్రబలముగా నున్నది కాంగ్రెసు పార్టీలో నే సమర్థులు చాలామంది కలరు వారిని విస్మరించి బయటి వారిని తీసికొని వచ్చుట వల్ల పార్టీలో ఉన్నటువంటి ప్రతిభా సామర్థ్యములు వినియోగపడుగాక వ్యర్థమగుచున్నవి లేదా అట్టి సమర్థులు ప్రభుత్వ ప్రతినిధులు పక్షముగా ఏర్పడు చున్నారని పార్టి సభ్యులు భావించు చున్నారు.

అయినా, మరొక మంత్రి అవసరముగా ఉండవలెనా అనే సందేహము మాడా కలుగుచున్నది రాజగోపాలాచారిగారు ఒక వ్యవహార శాఖకు అధికారం వహించి మంత్రి పదవిని స్వీకరించుటకు ఒప్పుకొనే యెడల ఆయా మంత్రుల వ్యవహార శాఖలను మార్పు చేయుట సర్దారు పటేలుగారి మరణమువల్ల ఏర్పడిన ఖాళీ స్థానమును పూర్తిచేయుటకు తగిన వ్యక్తిని నియమించుటకు ఆలోచించుట అనేది సందేహించదగినది.

ఈ వ్యవహార సమన్వయము గూర్చి యిప్పుడు వెంటనే ఆలోచించుటకు పండిట్ నెహ్రూ యిప్పుడు సమ్మతించుటలేదు. కాని, ఇండియా పార్లమెంటుయొక్క ప్రస్తుత సమావేశము వాయిదా వేయబడే లోపుగా డిప్యూటీ లీడరును (సభ కొక ఉపనాయకుని) ఎన్నుకొనుట అవసరమని నెహ్రూగారికి సలహా జరుగుతుంది ఆ దుకు ప్రధాన మంత్రి అంగీకరించేయెడల, ఈపదవికి ఏకగ్రీవంగా ఎన్నుకొనబడే అవకాశం కి రాజగోపాలాచారిగారికి బాగా ఉన్నది ఉప నాయకుడుగా ఎన్నుకొనబడిన వారే ఉప ప్రధానిగా అవశ్యము వ్యవహరించవలెనని నిర్బంధం లేగుడు ఉపప్రధానిగా యెవరు ఉండవలెనను విషయమును ప్రధాన మంత్రి తన యిష్టానుసారం నిర్ణయించవచ్చును

సర్దార్ పటేలు కానుకలు సన్మాన పత్రములు

అహమ్మదాబాదు డిసెంబరు 20: సర్దారు పటేలుకు ఆయన జీవితకాలములో సమర్పింపబడిన పేటికలను సన్మాన పత్రములను నవజీవన ముద్రణాలయ భవనములో భద్రపరిచెదరు అక్టోబరు మాసం తమున సర్దార్ పటేలు ఈ ముద్రణాలయమును ప్రారంభించియు దీని ఈ సన్మాన పత్రాదికమును ముద్రణాలయ భవనములో భద్రపరుచు నిర్ణయమును ఢిల్లీలో సర్దార్ పటేలుగారితో సాలోచించి ఒకమాసం క్రిందట గాని చియు దీని సర్దార్ పటేలు ఆత్మీయులకు బొంబాయి పశ్చిమ నవజీవన్ ముద్రణాలయ మేనేజింగ్ ట్రస్టీ శ్రీ జీవాంజీ దేశాయి గారు సర్దార్ పటేలు బొంబాయి నివాసములో నున్న పేటికలను, సన్మానపత్రములను అహమ్మదాబాదు తీసికొనివచ్చియున్నారు ఢిల్లీలోనున్నవాటిని త్వరలో యిచ్చటికి తీసికొనివచ్చెదరు నవజీవన్ ట్రస్టువారు సుజరాతీలో సర్దార్ పటేలు జీవితచరిత్ర మొదటి సంపుటము విడివరకే ప్రచురి చియుండిరి సర్దార్ పటేల్ ఉపన్యాసాదికమును వారు త్వరలో ప్రచురించెదరు ఈ ట్రస్టుకు సర్దార్ పటేలు అధ్యక్షుడుగా నుండెను.

ఈ సిద్ధాంతములను అవాదిచిన యెడల వాటిని స్థాపించేయుటకు సంబంధించిన చిల్లరవిషయములను సులభంగా నిర్ణయించుకొనుచు నేపాలయొక్క చిరకాలము గత ప్రభుత్వసంప్రదాయమును భగ్నము చేయకుండా కొత్త మార్పులను చేయు నిమిత్తమూ యీ రీతిగా సలహా లివ్వబడెను

నేపాల ప్రధానమంత్రి వద్దనుండి యీ క్రింది రీతిగా ప్రత్యుత్తరం వచ్చెను.—

నేపాలు దేశపు శాంతి భద్రతలకు భంగము లేకుండా చేయవలసిన మార్పు లను గూర్చి మా ప్రభుత్వమును శ్రద్ధగా ఆలోచించుచున్నది. వీలైనంతి వేగంగా తుదిమయమై పరిశీలించుచున్నాము. సూచిత రాజ్యాంగ సంస్కరణములగూర్చిన పథకము యీ మధ్యంతరంలోగా ఒక ప్రకటన చేయబడును. మిత్ర భావంతో ఇండియా మంత్రివర్గం మా నేపాలు ప్రతినిధులతో సంప్రదించినందుకు మేము కృతజ్ఞత తెలిపించుచున్నాము.

నేపాల గవర్నమెంటువారు మా ఫలితాలను నిదానంగా శ్రద్ధగా పరిశీలించవలెనియే కోరుచున్నాము.

నేపాలరాజ్యంలో జరుగుచున్న అంతర్గత కలహములను దు ఇండియా గవర్నమెంటు పూర్తిగా తటస్థభావము వహించియున్నది ఖరీదాద్దులోనున్న మా ఆఫీసరులకు యీ విషయమై కట్టుదిట్టమైన ఉత్తరువులు జారీ చేయబడెను వారు అవుత్తర్వులను అనుసరించి వ్యవహరించుచున్నారు.

నేపాలు ప్రభుత్వమునకు ఇండియా ప్రభుత్వము కు సమష్టి ప్రసక్తుల నిర్మాణముల వ్యవహారములో నేపాలువారు మా ఉద్యోగులతో మనుష్యులం వాటికి సంబంధించిన పనులను జరుపుచున్నారు. ఇట్టి నిర్మాణకార్యములలో ముఖ్యమైనది కోసీపథ ప్రాజెక్టు నేపాలులోని ఉల్లంఘనలవల్ల అదటి యీ ప్రాజెక్టుకు సంబంధించిన పని కి ఆటంకము కలిగెను. మేము అవలంబించిన తటస్థభావమును అనుసరించి యీ నిర్మాణ కార్యములకు సంబంధించిన పనులను పూర్తి చుటకు ఆటంకములు కలుగకుండునట్లుగా తోడ్పడ తగ మని నేపాలు ప్రభుత్వమును కోరితిమి. అచటపని చేసెడి మా మనుష్యులను రక్షించుటకు రక్షణ సాధనములను ఏర్పాటు చేయుచున్నాము.

నేపాలు ప్రభుత్వము మారిన రాజ్యాంగ అస్కరణములను ధర్మయించి అనుసరించుటకు గాను కాబినెట్ కమిటీ యొకటి యేర్పరచి యున్నదని ఇండియా ప్రభుత్వము పూనుకొనుట అదు

నేపాలు విషయములకు ఢిల్లీలో జరిపిన చిన్న టికన్న ప్రపంచ వ్యవహారములకు మరింత క్లిష్టమైనవి కనుక నేపాలు వ్యవహార మరి మార్పుకరమును అల్లరించినట్లయితే ప్రజ మూడ మెక్కువగును.

త్రిభువన విక్రమషాగారికి మహారాజుగా అంగీకరించాలి అట్లుగాక ఒక పనివాడికి రాజుగా నియమించి వారిస్థానానికి ఒక ప్రతినిధి వ్యవహరిస్తూ ఉండేయెడల నూతన రాజ్యాంగ సంస్కరణములను ప్రవేశపెట్టుటగాని, అమలుపరచుటగాని మరింత సాధ్యము కాదు.

ప్రజాప్రాతినిధ్య బిల్లు

సోషలిస్టుపార్టీ అభిప్రాయం

బొంబాయి, డిసెంబరు 19: సోషలిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శియైన అశోక్ మెహతాగారు ఇవాళ ఒక ప్రకటనచేస్తూ, 1950 నాటి ప్రజాప్రాతినిధ్య బిల్లు కంటె కొన్ని అంశాలు, సర్వమతమైన స్త్రీపార్టీ పూర్వకమైన ఎన్నికలకు కొలబద్దపెట్టి ముందు జాగ్రత్తలు కలిగియున్నాయి. కాబట్టి తప్పకుండా మద్దతివ్వదగినవై యున్నాయని చెప్పారు

పర్యవసానం

ఈవూరి కాపు పథి లో డిసెంబర్ 15 వ చలిమంట వేసుకుంటూ ఉండగా ప్రమాదాన ఒక యిల్లు కాలిపోయింది.

22 12 50 శుక్రవారం నుండి
మద్రాసు సెలెక్టులో రోజూ 3 ఆటలు
విజయ్ దివాకర్ సరోజ్ వారిచే గొప్ప కథ
మృదుమధురమైన పాటలతోను భావోద్రేకములతోను నిండిన చిత్రము.
రాజ్ కమాల్సు భూల్ (పొరపాటు)
శ్రీ జేటి దివాకర్ సరోజ్ సమాజ పరశురాం నటి చినది.
సిద్ధపరుస్తుడు వి. అవధూత్ డైరెక్షన్

22—12—50 శుక్రవారం నుండి
ఖర్దీన్ పిక్చర్సు వారి సంగీతమయ చిత్రము
షా
నట నటన
సురయ, రహమాన్, మనోరమ, డేవిడ్, కక్కూ, సప్రూ
ఆల్ ఇండియా ప్రీమియర్
మద్రాసు
సార్ - శ్రీ కృష్ణ - సయాని థియేటర్లలో
రోజూ 3 ఆటలు మ॥ 3 15; సా॥ 6 30; రా॥ 9 30 గం॥ లకు
మొదటి రెండు హెచ్చుతరగతులకు థియేటరువద్ద ఉ॥ 9 గం॥ ల నుండి 12 గం॥ లవరకు టిక్కెట్లు యిందుగా కొనుక్కోవచ్చును.
శ్రీ సరస్వతి పిక్చర్ పాలెస్ / విజయవాడ & గుంటూరు.
రాబోవు మార్చు: ప్రభాత్ — బెంగుళూరు
త్వరలో అన్ని ముఖ్య కేంద్రాలలోను విడుదలకై వేచియుండండి
ఆల్ - ఇండియా ఫిలిం కార్పొరేషన్ లిమిటెడ్

ఉత్తర అట్లాంటిక్ వ్యవస్థతో పశ్చిమ యూరప్‌సంఘ ఏకీకరణ

అంతిమనిర్ణయం ఐసెన్‌హోవర్‌దే

నని బ్రస్సెల్స్ సంధిదేశాల నిర్ణయం

బ్రసెల్స్, డిసెంబరు 20 పశ్చిమయూరపు సంఘానికి, ఉత్తర అట్లాంటిక్ సంధిసంస్థను ఐక్యం చేసేవిషయమై అంతిమ నిర్ణయం తీసుకొనవలసిన బాధ్యతను పశ్చిమయూరపు సర్వసైన్యాధ్యక్షుడైన జనరల్ డ్వైట్ ఐసెన్‌హోవర్‌కు విడిచిపెట్టడానికి బ్రసెల్స్ సంధి దేశాలు నేడు నిశ్చయించినవి

బ్రసెల్స్ సంధి దేశాల విదేశాంగమంత్రులు నేడిక్కడ సమావేశం జరిపి, 12 ఉత్తర అట్లాంటిక్ సంధి దేశాలు నిన్నటిరోజున తీసుకున్న నిర్ణయం రీత్యా పై చర్యను తీసుకొనక తప్పదని నిర్ణయించారు.

సమావేశాన తరం బ్రిటన్ ఫ్రాన్సు బెల్జియమ్ నెదర్లాండ్సు లక్సెంబర్గుల విదేశాంగ మంత్రుల పశ్చిమయూరపు రక్షణ వ్యవస్థ పునర్నిర్మాణం జరుగుతుందని అధికారరీత్యా ప్రకటించారు

ఉత్తర అట్లాంటిక్ సంధి సంఘం నిన్నటి రోజున సమావేశం జరిపిన రాష్ట్రప్రభుత్వ కేంద్ర కార్యాలయం బ్రజానీ భవనంలో నేటి ఉదయం ఈ సమావేశ మూడా జరిగింది

సమావేశంలో బ్రిటిష్ విదేశాంగమంత్రి హెరాల్డ్ మెక్‌మిలన్, బెల్జియమ్ విదేశాంగమంత్రి పాల్ వాన్ జీలాండు, నెదర్లాండ్సు విదేశాంగమంత్రి డాక్టర్ పిక్కర్ లక్సెంబర్గు విదేశాంగ మంత్రి జోసెఫ్ బేక్ పాల్గొన్నారు ఫ్రెంచి విదేశాంగ మంత్రి రాబర్ట్ షూమాన్ తిరుగుప్రయాణమై ఇక్కడి ఫ్రెంచి రాయబారి జీన్ సోటస్ లాక్ పాల్గొన్నాడు

పశ్చిమయూరపు సంఘం పునర్నిర్మాణం జరిగినప్పటికీ, బ్రసెల్స్ సంధిరాష్ట్రాలు తమకు ఉన్న బాధ్యతలను తొలగ ఇకను గుర్తుగా నిర్వహించగలమని విదేశాంగ మంత్రులు ప్రకటించారు

స్తుతం ఫీల్డ్ మార్షల్ లార్డ్ మంగమరీ ఆ పని చేయటానికి తగిన ధనంలేదనీ బాగా అదాయాన్ని ఇచ్చే సిటీ పోస్టాఫీసులకూడా దానివల్ల నే తెరవటం సాధ్యం కావటంలేదనీ అన్నాడు

"తింతి తపాలాశాఖ కెనడా కాన్ మెయిలు రవాణాకు రైల్వేలకు ఎంతోడబ్బు చెల్లి చవలసివస్తున్నది భూమిమీద పోస్టు తపాలా మొత్తం ఏడాదికి 7% పెరుగుతున్నది కాని తపాలాశాఖలను అచ్చు కొట్టటానికి 3 లక్షలు ఈ ఏడాది అయిదు వచ్చేలేదు 30 లక్షలవుతుంది అని ఆయన వెల్లడించాడు.

ఈ డిమాండ్ ఆమోదింపబడ్డతరవాత పశ్చిమయూరపు సర్వసైన్యాధ్యక్షుడు ఐసెన్‌హోవర్ దే నని బ్రస్సెల్స్ సంధిదేశాల నిర్ణయం

అధిపత్యంకిందఉన్న రక్షణ వ్యవస్థను ఏవిధంగా మార్పుచేసేది వారు తమ ప్రకటనలో వివరించలేదు పశ్చిమసంఘ పలహా మండలిగా విదేశాంగమంత్రులు జరిపిన పదవ సమావేశం ఇది.

సమావేశం ముగిసినతరువాత పశ్చిమసంఘ ప్రతినిధి ఒకరు ఇలా చెప్పారు—"ఇంతవరకు పశ్చిమయూరపు సంఘంగా ఉన్న వ్యవస్థ ఇకముందు ఆ తరి చాలి లేదా ఉత్తర అట్లాంటిక్ సంధి సంఘంలో ఐక్యం కావాలి బ్రసెల్స్ సంధి పరిణామంగానే ఉత్తర అట్లాంటిక్ సంధి సంఘం ఏర్పడి దీ ఈ విధంగా అయిగా దేశాల ప్రారంభించిన కృషి ఇకముందుగుకూడా కొనసాగుతుంది

"పశ్చిమ యూరపు సర్వసైన్యాధ్యక్షుని అధికారి ది ప్రాంతీయ సైన్యాధికార వర్గాలు ఉంటాయి"

జర్మనీ సైన్యదళాలు ఏప్రాంతం అధికారకిందఉంటాయని ప్రశ్నించగా ఆవిషయంపై చర్చలు జరుగలేదనీ జర్మన్ సైన్యదళాలకు ఇతర సైన్యాలతో సమానమైన ప్రతిపత్తి ఉంటుందనీ ఆయన సమాధానం చెప్పాడు.

ఆయన ఇంకా ఇలా చెప్పాడు "పశ్చిమ యూరపుసంఘ సైన్యాధ్యక్షుడు ఫీల్డ్ మార్షల్ లార్డ్ మంగమరీ భవిష్యత్ పైకూడా నేడు చర్చలు జరుగలేదు

"బ్రసెల్స్ సంధిలో రక్షణకు సంబంధించిన విషయము పరిశీలనచేయవలసి జరుగు

జర్మనీ పునరాయుధధారణపై అగ్రరాజ్య చతుష్టయం చర్చించాలన్న రష్యా ప్రతిపాదనకు బ్రిటన్ ఫ్రాన్సు సమాధానాలు ముసాయిదాను ఈ సమావేశం ఆమోదించింది

సమావేశాన తరంపై నిర్ణయాలను పొందుపరుస్తూ ఒక అధికార వివరణని విడుదల చేశారు.

రష్యాప్రతిపాదనకు పశ్చిమ దేశాల సమాధానం

బ్రసెల్స్, డిసెంబరు 20: జర్మనీపై చర్చలకు అగ్రరాజ్య చతుష్టయం సమావేశం జరపాలని రష్యా లోగడచేసిన ప్రతిపాదనకు సమాధానంగా, చర్చనీయాంశాల పట్టిక తయారుచేసేనిమిత్తం విదేశాంగమంత్రుల ప్రతినిధులు మొదటి సమావేశం జరపాలని బ్రిటన్ ఫ్రాన్సు అమెరికా తెలియపరచినట్లు ఇక్కడి రాజకీయ వర్గాలవారు వెలుబరుచుచున్నారు

రష్యాప్రతిపాదనకు సమాధానగా పంపే లేఖ ముసాయిదాను మూడున్ హెచ్ ఎచిసన్‌లు గతరాత్రి ఇక్కడ జరిపిన సమావేశములో ఆమోదించారు

విదేశాంగమంత్రుల ప్రతినిధులు సమావేశం జరిపి, తగినఏర్పాట్లు చేసేపర్యంతం అగ్రరాజ్య చతుష్టయం సమావేశం జరపాలని పశ్చిమ మిత్రదేశాలు ప్రతిపాదించవని తెలుస్తున్నది

అంతేకాక, తేడలం జర్మనీ పునరాయుధధారణపైమాత్రమే చర్చలు జరపడానికి ఈ దేశాలు అంగీకరించవని స్పష్టమగుచున్నది.

చర్చనీయాంశాలను విస్తృతం చేయడానికి రష్యా అంగీకరి చడ పై అగ్రరాజ్యచతుష్టయ విదేశాంగమంత్రుల సమావేశం జరగడం ఆధారపడియున్నది.

పశ్చిమ మిత్రదేశాల సమాధానాలను శుక్రవారంనాడు మాస్కోలో రష్యా విదేశాంగ కార్యాలయానికి అందచేయడం జరుగుతుందని ఇక్కడివారు చెబుతున్నారు

పశ్చిమజర్మనీతో సంప్రదింపులు

బ్రసెల్స్ డిసెంబరు 20 అట్లాంటిక్ సైన్యాలో జర్మనీసాల్గొనడంపై పశ్చిమ జర్మనీ ప్రభుత్వ లో జరిపే సంప్రదింపులలో జర్మనీలోని పశ్చిదేశాల హైకమిషనర్లకు తగినంత స్వాతంత్ర్యి మిచ్చినట్లు ఇక్కడి విశ్వసనీయమైన వర్గాలవారు చెబుతున్నారు

జర్మన్ ప్రజాతిసైన్యానికి అనుబంధగా సాంకేతిక విమానసైన్యం నిర్మించడానికి అట్లాంటిక్ సంధిదేశాలు నిశ్చయించినవి తమసైన్యాలకు సమానమైన ప్రతిపత్తి ఉండదనే జర్మనుల అనుమానాన్ని ఈనిర్ణయ ఎ తవరకు నివృత్తిచేయగలదో తెలియదు

బ్రిటిష్ యూరోపులలో కెనడా సైన్యాలు

ఒటావా, డిసెంబరు 20: పదివేలమంది సైనికులున్న కెనడా ప్రత్యేక ప్రజాతిసైన్యము, కెనడా విమానబలానికి చెందిన మూడు, ఫైటర్ విమానదళాలు వచ్చేఏడాది

రంటాలీ పరిస్థితులపై ఒరిస్సా ప్రభుత్వ ప్రకటన

పరిసరాల్లో ముఖ్యమంత్రి పర్యటన

